ANDHRA JYOTI, VIJAYAWADA Regd. No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones: 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123041

సంపుటి 15
సంచిక 146

విజయవాడ, నవంబరు 28, 1974 గురువారం

6 పేజీలు
25 పైసలు

విచిత్రమైన దాంపత్యం

[illegible] — రాజధానీ యూనివర్సిటీ విద్యార్థి ఒకరు [illegible] క్రితం [illegible] మారాలు ఈ కొత్త యువతి [illegible] సహోద్యోగి అయిన అన్వర్ అనే [illegible] ఆమె [illegible] అనే పేరు పెట్టుకుంది. అన్వర్ అనే [illegible] మరొకరు [illegible] అన్వర్ అనే [illegible] ఎన్నటికీ [illegible] అయిన [illegible] ఎలా [illegible] అని [illegible] ఎలా [illegible] అని [illegible] అని చెప్పాడు.

గుండెజబ్బు నివారణిగా పాలు

న్యూఢిల్లీ నవంబర్ 27- పాలపల్లి గుండెజబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. అవి కాలేయాన్ని ఆరోగ్యంగా వుంచడానికి తోడ్పడతాయి. ఇక్కడ జరుగుతున్న ఇంటర్నేషనల్ డెయిరీ కాంగ్రెసులో పాల్గొంటున్న ఒక ఆస్ట్రేలియన్ పాడిపరిశ్రమ నిపుణుడు ఇటి అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

వాణిజ్యం పునరుద్ధరణకు ఇండియా, పాకిస్తాన్‌లు సూత్రప్రాయంగా సమ్మతి

న్యూఢిల్లీ, నవంబర్ 27— రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని పునరుద్ధరించుకొనడానికి ఇండియా, పాకిస్తాన్‌లు నేడు సూత్రప్రాయంగా అంగీకరించాయి.

నేడు మొదటి పర్యాయం చర్చలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయని ఒక ప్రకటనద్వారా తెలుస్తున్నది.

రెండు దేశాలమధ్య సాధారణ పరిస్థితుల పునరుద్ధరణలో ఒక భాగంగా వాణిజ్య, ఆర్థిక సంబంధాలను పునరుద్ధరించాలని కోరే నిక్షా ఒప్పందానికి అనుగుణంగా ఉభయపక్షాలు నేడు సమస్యను పరిశీలించాయి.

కడచిన దశాబ్దం కాలంలో తమ తమ దేశాలలో జరిగిన ఆర్థికాభివృద్ధిని గురించి, ముఖ్యంగా ఎగుమతుల రంగంలో శీఘ్ర గతిన జరిగిన పురోభివృద్ధిని గురించి రెండు పక్షాలు పరస్పరం తమ చొప్పున సందర్భంగా తెలియచేసుకున్నాయి.

రెండు దేశాలలో లాగోళకంగా వున్న వనరుల కారణంగా వాణిజ్యానికి ప్రయోజనకరంగా వుండే కొన్ని వస్తువులను గురించి కూడా నేడు జరిగిన చర్చలలో ప్రస్తావించారు.

రేపుగాని, శనివారంనాడు గాని ఈ వస్తువులను గురించి ఓపరంగా చర్చలు జరుపుతారు. శుక్రవారంనాడు చర్చలు వుండవు.

వాణిజ్యంపై ప్రస్తుతంవున్న నిషేధాన్ని త్వరలో తొలగించే విషయంలోనూ, వాణిజ్యం వివరాలపైనా ఉభయపక్షాలు ఒక నిర్దిష్టమైన ప్రకటనను శీఘ్రవారం చేయగలవని భావిస్తున్నాము.

పాకిస్తాన్ నుంచి వచ్చిన అధికారుల బృందానికి విదేశ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ ఇక్బాల్ అహ్మద్ నాయక్; భారత ప్రతినిధివర్గానికి వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ యు. టి. షా నాయకత్వం వహించారు.

బీహార్ ఉద్యమాన్ని ఇతర రాష్ట్రాలకు విస్తరించడానికి ప్రతిపక్షాలు నిర్ణయించాయి

లోకంతీరు

"అందరూ జుట్టు పెంచేస్తున్నారు బాబూ! మళ్ళీ ఎవరన్నా గుండు చేయించుకుని ఇదే ఫ్యాషన్ అనేదాకా మాకు తప్పదు!"

పారిశ్రామిక సలహా మండలుల ఏర్పాటు

కార్మిక వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు శ్రీ అంజయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27— పరిశ్రమలలో కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలను అమలుజరిపేటట్టు చేయడానికి మేనేజ్‌మెంట్స్‌పై ఒత్తిడికి చేకూర్చడం విరుద్ధమనలను పర్యవసానాలేయవలసిన ప్రభుత్వం యోచిస్తున్నట్టు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య నేడిక్కడ ప్రకటించారు.

ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి సలహా మండలులను నెలకొల్పడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, వివాదాలు మంచి స్థాయిలో పరిష్కారం కావడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అలా జరగకపోతే ప్రభుత్వమే నిర్ణయం ప్రకటించి దేశరక్షణ నిబంధనల మేరకు వేతనాలను అమలుజరిపేటట్టు చూడగలదని స్పష్టం చేశారు.

లేబర్ కమిషనర్ అధ్యక్షతన పారిశ్రామిక వ్యవస్థలలో సలహా మండలులను నెలకొల్పవలసిన ప్రభుత్వం నిశ్చయించినట్టు కూడా శ్రీ అంజయ్య స్పష్టంచేశారు.

దేశరక్షణ నిబంధనలను అమలుపర్చాలన్న ప్రభుత్వం నిర్ణయానికి వివాదానికి సంబంధించిన పక్షాలన్నీ కట్టుబడివుండాలని, ఎలహామంతరి నిర్ణయాలపై కోర్టులకు వెళ్ళకుండా ఎలాంటి అడ్డంకులు జరుగుతుందని శ్రీ అంజయ్య చెప్పారు.

ఎ. కదార జరుపనారు, జాతీ ఇంజనీరింగ్, రసాయన ఎరువుల ఫ్యాక్టరీలలో సహా అన్ని పరిశ్రమలలో సలహా మండలులను ఏర్పాటుచేయవలసిన ప్రభుత్వం నిశ్చయించింది అన్నారు.

వ్యవసాయ కూలీలు, టీపీ కిల్లు పనివారు కార్మికుల వేతనాలను పెంచాలని ప్రభుత్వం అనుకొంటున్నట్టు మంత్రి వెల్లడించారు.

సిమెంట్ పరిశ్రమలతోసహా కొన్ని పరిశ్రమలలో గౌరవగౌరవాన్న కాంట్రాక్టు లేబర్ విషయమై హైకోర్టు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అన్నారు.

సంవత్సరం పైబడి పరిశ్రమల కార్మికుల ఉద్యోగాలను మస్మెనెట్ చేయడానికి కూడా ప్రభుత్వం తర్కించి నైతికంగలదని శ్రీ అంజయ్య అన్నారు.

హైదరాబాద్ ఆల్విన్‌లో స్కూటర్ల ఉత్పత్తి

1975 ఆగస్టునాటికి ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 27— హైదరాబాద్‌లోని ఆల్విన్ మెటల్ వర్క్స్, 1975 ఆగస్టు - సెప్టెంబరునాటికి స్కూటర్ల ఉత్పత్తి ప్రారంభిస్తుందని లోకసభలో శ్రీ ఎ. వి. జార్జ్ నేడు తెలియజేశారు.

మొదటి వార్షిక ఉత్పత్తి లక్ష్యం 12 వేల స్కూటర్లు. 1976 జూలైనాటికి పూర్తి స్థాయిలో ఉత్పత్తి జరుగుతుంది. 1977 జూలైనాటికి ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తి 24 వేల స్కూటర్లు ఎయారీ చేయగలుగుతుంది.

బంగాళాఖాతంలో తుఫాను

పశ్చిమబెంగాల్ తీరాన్ని తాకవచ్చునట

మద్రాసు, నవంబర్ 27— బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రమైన తుఫాను ఉత్తర దిశగా పయనించి నేటి ఉదయం 8.30 గంటలకు పశ్చిమబెంగాల్‌కు 410 కిలోమీటర్లు తూర్పుగా కేంద్రీకృతమైనట్టు ప్రాంతీయ వాతావరణ కార్యాలయం ప్రకటించింది.

ఇది ఉత్తర దిశగా పయనించి, నేటి అర్ధరాత్రికి పశ్చిమ బెంగాల్ తీరాన్ని తాకవచ్చునని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కోస్తా జిల్లాలకు ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన విస్తరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 27— ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన క్రమక్రమంగా కోస్తా జిల్లాలకు వ్యాపించుతున్నట్టు నేడిక్కడకు అందుతున్న అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

తూర్పు గోదావరి జిల్లా పట్టణాలలో జరుగుతున్న సమ్మెలలో హైస్కూలు విద్యార్థులు సంపూర్ణంగా పాల్గొంటున్నట్టు అవుతున్నది.

బందరులో నేడు విద్యార్థి సదస్సు జరగవలసి వున్నది. విశాఖపట్టణం నుంచి విద్యార్థి ప్రతినిధులు సదస్సులో పాల్గొనడానికి వచ్చినట్టు కూడా తెలుస్తున్నది.

నేడే ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం

మద్రాసు నవంబరు 27— రేపు ఢిల్లీలో జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో కావేరి నదీజలాల వివాదం గురించి చర్చించే నిమిత్తం తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి. ఇద్దరు క్యాబినెట్ మంత్రులు శ్రీ పి. పళ్ళనిగం, శ్రీ ఎస్. మాధవన్ వెళ్ళనున్నారు.

ఢిల్లీ చర్చలలో తమిళనాడు పాల్గొనాలన్న నిర్ణయాన్ని నేటి ఉదయం ఇక్కడ జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఏకగ్రీవంగా తీసుకున్నారు.

కాశ్మీర్ మంత్రి రాజీనామా

జమ్ము, నవంబరు 27— ఇటీవల కాశ్మీర్ మంత్రివర్గంలో చేసిన మార్పులలో గుర్జార్ బులాకికి తగిన ప్రాతినిధ్యం ఇవ్వలేదని కాశ్మీర్ మంత్రివర్గంలో ఎగువదాపివున్న శాఖ స్టేట్ మంత్రి శ్రీ మియాన్ ఇఫ్తీఖార్ అహమ్మద్ రాజీనామా చేశారు.

ఈ విషయం గుర్జార్ నాయకులు శ్రీ నూరుద్దీన్ హబరియా వెల్లడి చేశారు.

ఎన్నికల ఖర్చు సమస్య పరిశీలనకు కమిటీ

ప్రధాని సూచనకు కాంగ్రెసు పార్టీ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 27— ఎన్నికల ఖర్చులను క్రమబద్ధంచేయడానికి అవసరమైన సంస్కరణల గురించి పరిశీలన జరపడానికి ఒక కమిటీని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నియమించనున్నట్టు తెలియవచ్చింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఇట్టి సూచనచేసినట్టు తెలుస్తున్నది.

ఈ సమస్యపై పార్టీ సమావేశంలో ఇంకా చర్చ పూర్తికాలేదు. ఎన్నికలలో అభ్యర్థుల తరఫున ప్రచారం జరపడానికి అయ్యే ఖర్చులో కొంతభాగాన్ని ప్రభుత్వం భరించాలని అయుదుగురు సభ్యులు కోరారు.

విజయనగరంలో భూ ప్రకంపనలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, నవంబరు 28— నిన్న సాయంత్రం ఆరు గంటలకు ఇక్కడ తిరిగి భూమి తీవ్రంగా కంపించింది. ఆ సమయంలో ఇళ్ళ తలుపులు గట్టిగా కొట్టుకొన్నాయి. కుర్చీలలో కూర్చున్నవారు కిందికి పడిపోయారు. పాత ఇళ్ళమీదా, వాటికి అమర్చబడిన విద్యుద్దీపాలు ఊగినవాయి. ఆ ఇళ్ళగోడలకు చీలికలు ఏర్పడ్డాయి.

నేడు చేపవలామున మరొకసారి భూమి కంపించడంతో ప్రజలు అందరు భీతావహులై ఇళ్ళనుంచి వెలుపలకు వచ్చారు.

మంత్రులపై సభాహక్కుల తీర్మానాల విషయంలో వచ్చే వారంలో నిర్ణయం

దిగుమతి లైసెన్సుల కుంభకోణంపై చర్చ సందర్భంలో స్పీకర్ శ్రీ ధిల్లాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 27— నల్లధన మంత్రులపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సభాహక్కుల తీర్మానాలను అనుమతించే విషయంపై తన నిర్ణయాన్ని వచ్చేవారంలో ప్రకటించగలనని లోకసభ స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్ నేడు చెప్పారు.

దిగుమతుల లైసెన్సు కుంభకోణంపై సీబీఐ నివేదిక అందినతర్వాత దాన్ని సభకు సమర్పించగలమని లోగడ ఇచ్చిన హామీలను ఉల్లంఘించారని ఆరోపిస్తూ మాజీ హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, ఇప్పటి హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. ధర్మాధికారి న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలేలపై సభాహక్కుల తీర్మానాలను ప్రతిపక్ష సభ్యులు నోటీసులు ఇచ్చారు.

గత బుధవారంనుంచి సభలో తీవ్ర చర్చలకు, ఆగ్రహాలకు కారణభూతమైన ఈ అంశంపై నేడు కూడా సభలో రెండు గంటలపాటు తీవ్ర వాగ్వివాదం జరిగింది.

శ్రీ ఎ. గి. దాజీరావు, శ్రీ ఎస్. ఎన్. మిశ్రాలతోసహా ఎందరు ప్రతిపక్ష సభ్యులు సభాహక్కులను ఉల్లంఘించినట్టు తమపై వచ్చిన తీర్మానాలపై పార్టీపరమైన మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఒక ప్రకటన చేయాలని పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు.

అయితే, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగార్లు ప్రతిపక్షాల సూచనను అంగీకరించబోమని చెప్పినప్పుడు కాంగ్రెసు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

వ్యక్తిగతంగా హోం మంత్రి వున్నారని, ఈ వ్యవహారాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి చూడగలరని ప్రధాని అన్నారు. అయితే, ఈ సూచనలో ప్రతిపక్ష సభ్యులు ఏకీభవించకపోవడంలో ఈ విషయాన్ని తాను పరిశీలించగలనని స్పీకర్ అన్నారు.

సీ. బి. ఐ. నివేదికను సభకు సమర్పించేలా అనవసరంలేదు అన్న విషయాన్ని నిర్ణయించడానికి స్పీకర్ అధ్యక్షతన పార్లమెంటరీ కమిటీని నియమించాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎస్. ఎం. బనర్జీ, శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీలు కోరారు.

సభకు ఇప్పటికే వెల్లడించిన తీర్మానాలు గురించి చర్చిస్తున్న సమయంలో కొత్త సమస్యను లేవనెత్తడం సరికాదని స్పీకర్ చెప్పారు.

సీ. బి. ఐ. నివేదిక ప్రాతిపదికగా శ్రీ ఎస్. వాన్ వాయ, శ్రీ ఎల్. ఎన్. మిశ్రాలపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రతిపాదించాలన్న శ్రీ జ్యోతిర్మయి బసుకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుందని స్పీకర్ చెప్పారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ వి. ఎం. సాదిక్ వాలుండ్ అఫ్ ఆర్డర్ లేవనెత్తగా శ్రీ పీలూ మోడి అయ్య వ్యాఖ్యలు "అర్థరహితం" అని అన్నారు దానిపై శ్రీ సాదిక్ మాట్లాడుతూ "పీలూమోడి మాటలే వెలికితీతలు. అర్థరహితం" అని వ్యాఖ్యానించారు.

ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ షమీమ్ అహ్మద్ షమీమ్ మాట్లాడుతూ, గత అరోపణలుగా ఈ సమస్యపై జరుగుతున్న చర్చవల్ల దేశానికి ఎది లభించి వస్తుందని. ఈ కుంభకోణంలో మొత్తంవున్న సొమ్ము 28 లక్షల రూపాయలని చెప్పారు.

ఈ వ్యవహారంలోనికి కార్యాలయ ప్రముఖులు కూడా ఎందుకు పాల్గొనలేదు? సీ. బి. ఐ. నివేదికను సభకు సమర్పించడానికి ప్రభుత్వం అనుమతించకపోవడమే ఇంత ఉత్కంఠకు కారణమైనదని శ్రీ షమీమ్ అన్నారు.

సీ. బి. ఐ. నివేదికను సభకు సమర్పించాలా లేదా అన్న సమస్యపై ఇప్పటికే పరస్పర ఒక నిర్ణయం గైకొనలేకపోవడం వల్ల ఈ వ్యవహారంలో సభాధ్యక్షులు కూడా దాన్ని దేనికి అయిన వ్యాఖ్యానించారు.

'పంచాయతీరాజ్ వ్యవస్థలోనే గ్రామసీమల అభివృద్ధి సాధ్యం'

విశాఖప్రాంతీయసదస్సులో మంత్రులు, పరిషత్తుల చెయిర్మన్‌లు, ప్రజా ప్రతినిధుల సృష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్టణం, నవంబరు 27— పంచాయతీరాజ్ వ్యవస్థలో మాత్రమే గ్రామసీమలలో అభివృద్ధి సుసాధ్యమవుతుందని, ఈ వ్యవస్థను అభివృద్ధి చేసినందే దేశంలో ప్రజాస్వామ్యం పటిష్టమవుతుందనే నమ్మకం పెక్కుమందిలో వున్నదని నేటి ఉదయం ఇక్కడ పారంభమయిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖలు ప్రాంతీయ సమ్మేళనపు అధ్యక్షత వహిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ లక్కలావు లక్ష్మీణదాసు వర్ణించారు.

ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, రాజస్థాన్ రాష్ట్రాలలో పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాలు ఇతోధికంగా అభివృద్ధి చెందాయని ఆయన వివరించారు. మన రాష్ట్రంలో 1959లో ఈ వ్యవస్థను ప్రవేశపెట్టినదాని పెక్కు పరిణామాలను వారించడం జరిగినదని మంత్రి సోదాహరణంగా వివరించారు. పెక్కు ప్రాథమిక పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వెలిశాయని అయన పేర్కొంటూ ఈ వ్యవస్థవల్ల ప్రభుత్వానికి ఏమి ఎందుకు కలిగినదో ఎవరు అంతుపట్టడం లేదని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. జనారెడ్డి సదస్సులో పాల్గొంటూ పంచాయతీరాజ్ సంస్థలలో పనులు లోగడ బాగా జరిగేవని, పథకాలు కొరత వుండేది కాదని, రాసరాసు నీటి అధికారాలు అధ్వాన్నంగా తయారయ్యాయని, రాజకీయ ప్రేరణలు అసూయతలు పెచ్చుపెరిగిపోతున్నాయని నిశితంగా విమర్శించారు.

వి. డి. ఓ. లు కొర్యదిర్యులు. ఇతర ఉద్యోగుల పనియామకాలకి పంచాయతీరాజ్ సంస్థలకుసంబంధించి ప్రత్యేకంగా "పంచాయతీ రాజ్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం మంచిదని మంత్రి శ్రీ జనారెడ్డి తమ సుదీర్ఘ ప్రసంగంలో సూచించారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కొట్టం శ్రీరామమూర్తి ఉపన్యసిస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామసీమల అభివృద్ధికి జరుగుతున్న కృషిలో ప్రజలు పరిపూర్ణ పాల్గొనేట్టు చూడవలెనని, ప్రజల అవసరాలను తీర్చడంలో సమష్టిగా పని చేయవలెనని విజ్ఞప్తి చేశారు.

ప్రాంతీయ అభివృద్ధి మండలి అధ్యక్షులు శ్రీ రేచర్ల దశరథరామిరెడ్డి ప్రసంగిస్తూ ప్రస్తుతం పంచాయతీరాజ్ వ్యవస్థ బలపడడం చాలా అవసరమని, అభివృద్ధి కృషిలో ఈ సంస్థలు ప్రభుత్వంతో సహకరించవలెనని, పంచాయతీరాజ్ చట్టంలో కొన్ని మార్పులు చేసి అయినప్పటికీ దీనిని పటిష్టంచేయవలెనని పర్యవేక్షించారు.

రాష్ట్ర కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ అక్కిరాజు వాసుదేవరావు మాట్లాడుతూ, పంచాయతీరాజ్ వ్యవస్థ అవసరమని అన్ని ప్రాంతీయ సదస్సులు ఏక

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ జయప్రకాశ్‌తో ప్రధాని చర్చలు

లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 27— అవినీతిని తొలగించాలని, ఎన్నికలలో డబ్బు ప్రాబల్యాన్ని అరికట్టాలని తన ప్రభుత్వం, తన పార్టీ ఇతర పార్టీలకంటే ఎక్కువ అతతతో వున్నట్టు తాను సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు స్పష్టం చేసినట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో చెప్పారు.

నవంబర్ ఒకటవ తేదీన తాను శ్రీ జయప్రకాశ్‌తో జరిపిన చర్చలపై అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ సర్వోదయ నాయకుడు చేసిన కొన్ని సూచనలపై తాము చర్చించినట్లు చెప్పారు.

బీహార్ అసెంబ్లీని రద్దుచేసే సమస్య లేదని, అలా రద్దు చేయడంవల్ల ప్రజాస్వామ్య ప్రయోజనాలను కాపాడలేమని ప్రధాని చెప్పారు.

ప్రైమరీ సొసైటీల చేనేత నిల్వలకు 10 శాతం రిబేట్

—మంత్రి శ్రీ కేశవులు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27— డిసెంబరు ఒకటవ తేదీ నుంచి వచ్చే జనవరి 15వ తేదీ వరకు రాష్ట్రంలోని ప్రాథమిక చేనేత సంఘాల వద్ద పేరుకొనిపోయి ఉలవలో వున్న చేనేత వస్త్రాల నిల్వలలో 50 శాతం నిల్వలకు 10 శాతం రిబేట్ యివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని చేనేతలు పారిశ్రామిక శాఖల మంత్రి శ్రీ కే. వి. కేశవులు నేడు ఇక్కడ విలేకరులకు తెలియచేశారు.

ఈ సౌకర్యాలను ఎపెక్స్ సొసైటీల వద్ద నిలువలో వుండే చేనేత వస్త్రాల నిల్వల అసలు ఖరీదుపై 10 శాతం చొప్పున తగ్గించి వాటిని వినియోగదారులకు విక్రయిస్తారని మంత్రి పేర్కొన్నారు. ప్రైమరీ సొసైటీల వద్ద మూడు కోట్ల రూపాయలకు పైబడిన వస్త్రాల నిల్వలు పేరుకొనిపోయివున్నట్టు తెలుస్తున్నది.

ఎపెక్స్ సొసైటీ వద్ద పేరుకొనిపోయి వున్న చేనేత వస్త్రాల నిల్వల గురించి మంత్రి ప్రస్తావించి ఎగుమతులకు అర్హమైన నాణ్యత రకాలు చేనేత వస్త్రాలను ప్రచారం చేయడానికై హైదరాబాద్ లోను, మద్రాసులోను ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనిని గురించి సెంట్రల్ మార్కెటింగ్ కార్పొరేషన్ డైరెక్టరు కృషిచేస్తున్నారని మంత్రి శ్రీ కేశవులు చెప్పారు.

ప్రైమరీ సొసైటీలకు రిబేట్ పద్ధతిపై నూలు సప్లై చేసేందుకు ప్రభుత్వం పథకం రచించింది. 60 లక్షల రూపాయలు విలువచేసే నూలును ప్రైమరీ సొసైటీలకు సరఫరా పద్ధతిపై మార్కెట్ ధరకు సప్లై చేయడానికై రాష్ట్ర ప్రభుత్వం అదు సహకార నూలు మిల్లులను ప్రారంభించడానికి పర్యలు తీసుకొంటున్నదన్నారు.

చేనేత రంగంలో వివిధ రకాల ఉత్పత్తి ప్రభుత్వం చేసే పనివారినిమాలలో వాటు డిజైన్లు. స్పెసిఫికేషన్లు ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు.

తాడేపల్లి వద్ద రైలు ప్రమాదం

కృష్ణా ఎక్స్‌ప్రెస్ విజయవాడ నుంచి తిరుగు ప్రయాణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 27— నేటి ఉదయం హైదరాబాద్‌నుంచి బయలుదేరిన కృష్ణా ఎక్స్‌ప్రెస్ గుంటూరు వెళ్ళకుండానే నేటి మధ్యాహ్నం 2.45 గంటలకు ఇక్కడ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వెళ్ళిపోయింది.

తాడేపల్లి-మంగళగిరి మధ్య ఒక ఇంజను పట్టాలు తప్పడంవల్ల నేటి ఉదయం నుంచి గుంటూరు - విజయవాడల మధ్య రైళ్ళ రాకపోకలకు విఘాతం కలిగినట్టు, అందువల్ల కృష్ణా ఎక్స్‌ప్రెస్ గుంటూరు వెళ్ళనట్టు తెలిసింది.

సినీతారల క్రికెట్‌పోటీపై లోకసభలో గందరగోళం

న్యూఢిల్లీ, నవంబరు 27— ప్రభుత్వం నుంచి ఆశిస్తున్న ప్రత్యేక నియమావళిని ముందు సభ్యులు అమలు పరచాలని నేడు లోకసభలో పార్లమెంటరీ శాఖ మంత్రి శ్రీ బి. కె. గుప్తాల్ ఇండిపెండెంట్ సభ్యులు, షమీద్ అహ్మద్ షమీమ్‌లను ఆనడంతో సభలో గందరగోళం ఏర్పడింది.

పన్ను ఎగవేతన్న ఆరోపణలు గల సినిమా తారలతో ప్రభుత్వం క్రికెట్ ఉత్సవం నిర్వహించడంలోగల దౌర్జన్యాన్ని శ్రీ షమీద్ ప్రశ్నించడంతో వాదోప వాదాలు ప్రారంభమయ్యాయి.

స్వేచ్ఛగా హాజరుకావడానికి ఇంటర్వ్యూ ఏయడానికి శ్రీ షమీద్ వెళ్ళినపుడు, ఆయన కూడా ఇదే ఎదుర్కొన్న సమస్యలు ఎలా అమలు జరిపి వుండవలసిందని శ్రీ గుప్తాల్ అన్నారు

"పాత్రికేయుడుగా ప్రతివారికి కలుగుతుంది. నిజం తెలుసుకోవడం నా విధి" అని శ్రీ షమీం అన్నారు తనకు హాజీమస్తాన్‌ను మహారాష్ట్ర మంత్రి, ఒక జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు పరిచయం చేశారని ఆయన చెప్పారు.

"హాజీమస్తాన్ నుంచి నిజం తెలుసుకున్నాను. మీ అందరి గురించి అయన చెప్పాడు" అని షమీమ్ అంటూ కొంత చదివి వినిపించడం చూసారు

హాజీమస్తాన్ అరేబియా సముద్రం ద్వారా పర్యటనల అలసటలో ప్రముఖ యోగి మంత్రి శ్రీ గుప్తాల్ స్వయంగా వెళ్ళారని శ్రీ షమీద్ ఆరోపించారు.

తాను ప్రిమియర్ బోలు నాదార్ ఇంగా వెళ్ళనని షమీద్ ఆరోపణలే ముందు నిజాలు తెలుసుకోవాలని శ్రీ గుప్తాల్ అన్నారు.

హెయిలీ సెలాసికి ఉరిశిక్ష తప్పదా?

టోకియో, నవంబర్ 27— ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ రాజధాని 48 గంటలలోగా ఇతర తీరుబడ్డారని పర్యటన రేపాల దౌత్యవర్గాలు వెల్లడిస్తున్నట్టు ప్రెస్ ఫ్రాన్స్ వెలువడే ఒక పత్రిక నేడు తెలియచేసింది.

ఇంతకు కార్యక్రమానికి సిద్ధంచేసిన నిమిత్తం ఆదిస్‌అబాబాలో సిద్ధపడుతున్న హెయిలీ సెలాసీ 40 కిలోమీటర్ల దూరంలో వున్న ఒక పట్టణానికి తరలించి వెళ్ళారు అన్నారు.

ఇథియోపియా ప్రభుత్వానికి చెందిన 60 మంది సైనికులు, మరికొందరు ఉరికి బలి తీసుకున్నట్టు వీరు ఆరోపణలు చేసారు. ఇథియోపియా ప్రభుత్వం ఇప్పటికే ఒక పత్రిక నేడు తెలియచేసింది.

పోలీసు కాల్పులలో ఇద్దరు మృతి

కలకత్తా, నవంబరు 27— కలకత్తా పోలీసులు జరిపిన కాల్పులలో ఇద్దరు మృతి చెందారు. రోడ్డుపై కర్ఫ్యూలో నాన్న పరిశీలించడానికి పోలీసు కాల్పులు జరిపారు. ఈ సంఘటన జరిగిన ప్రదేశం ఆ పట్టణంలో ఉన్నట్టు తెలుస్తున్నది.

ఇండియాపై 13వ విజయం

బంగళూరు, నవంబరు 27— ఇండియాపై వెస్టిండీస్ క్రికెట్ జట్టు విజయం సాధించడం ఇది 13వ సారి. రెండు దేశాల మధ్య ఇప్పటికి 27 టెస్టుమ్యాచ్‌లు జరగగా ఇండియా 1971లో మొదట ఇండియా వెస్టిండీస్ పర్యటనలో ఒకసారి మాత్రమే గెలవగా మిగిలిన 15 పోటీలు డ్రాగా ముగిశాయి.

రాష్ట్ర విద్యుత్‌బోర్డుకు ఉద్యోగుల అల్టిమేటమ్

వచ్చేనెల 11లోగా కోర్కెలకు సమ్మతించకపోతే నిరవధిక సమ్మె ప్రారంభించగలరట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 27— రాష్ట్ర విద్యుత్ కార్మికుల కోర్కెలను వచ్చేనెల 11 వ తేదీ లోగా ఆమోదించకపోతే 11 వ తేదీ నుంచి కార్మికులు నిరవధిక సమ్మె ప్రారంభించగలరని సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ప్రకటించారు.

వారు కార్మిక సంఘాలు సంయుక్తంగా నేడు పోలీసు పోలీసు మీడియాకు అందచేసినవి.

కేంద్ర వేతన సలహా సంఘం సిఫారసుల ప్రాతిపదికగా ఉద్యోగుల జీతభత్యాలను సవరించేలా సలహా ఇచ్చి దాదాపు సంవత్సరం అయ్యాక 1971 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఇవ్వాలని అధికారిక ఉద్యోగుల రిజిస్టర్ మెంబర్ సంఘాలు ఉద్యోగులు కోరుతున్నారు.

మూడవ కొలతకే సవరణలను మహారాష్ట్రలో జరుగుతున్నట్టు ఏనాజీ వాస్తవ పద్ధతులలో జరుగుతున్నట్టు ప్రభుత్వ కార్మికులు కోరుతున్నారు.

భూమిలేని పేదల కోసం ఫ్యాస్‌బుక్ విధానం

—మంత్రి శ్రీ నరసారెడ్డి ప్రకటన

మహబూబ్‌నగర్, నవంబరు 27— మహబూబ్‌నగర్ జిల్లా కర్నూలు కార్యకర్తల సమావేశంలో మంత్రి శ్రీ నరసారెడ్డి మాట్లాడుతూ భూమిలేని పేదలకు భూమిని పంచి పెట్టడంతోపాటు వాటిలో [illegible] అన్నారు.

[illegible]

[illegible]

[illegible]

1974 నవంబర్ 28 గురువారం	1974 నవంబర్ 29 శుక్రవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక శు॥ చతుర్దశి: రా॥ 9-38 భరణి: మ॥ 2-01 వర్జ్యం: రా॥ 3-05 నుంచి 4-41 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక శు॥ పౌర్ణమి: రా॥ 3-56 కృత్తిక: నా॥ 3-10 వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఆహారరంగం

దేశంలో ఆహార పరిస్థితి ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నంత అధ్వాన్నంగా లేదని ప్రభుత్వం అంటుంది. ప్రభుత్వం చిత్రిస్తున్నదానికంటె చాలా ఘోరంగా పరిస్థితి వున్నదని ప్రతిపక్షాలు ఆరోపిస్తాయి. ఆకలి చావులు జరగలేదని ప్రభుత్వం, జరిగాయని ప్రతిపక్షాలు వాదిస్తాయి. ఈ వాదప్రతివాదాలు అంతులేకుండా జరగడం ఒక రివాజు అయిపోయింది.

నిజానికి, మన ఆహార రంగం పరిస్థితి ఎన్నడు సంతృప్తికరంగా లేదు. మొత్తం దేశాన్ని తీసుకుంటే ఈ ఏడాది పరిస్థితి పరవాలేదు అనిపించిన సందర్భాలు అరుదు. ప్రణాళికా లక్ష్యాలు సిద్ధించిన సందర్భాలు లేనే లేవు.

ఎక్కడో ఏటో లోపం లేకపోతే, స్వాతంత్ర్యం సిద్ధించి రెండున్నర దశాబ్దాలు దాటిన తర్వాతకూడా ఆహారరంగంలో ఈ స్థితి ఎల్యాన్ని మనం ఎందుకు అనుభవించవలసి వస్తున్నది? ఈనాటికి సయితం దిగుమతుల కోసం ఎందుకు అర్రులు చాచవలసివస్తున్నది?

మన ఆర్థిక వ్యవస్థలో అత్యధిక భాగం వ్యవసాయంపై ఆధారపడివున్నదని మనకు తెలుసు. నూటికి 70 మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడినవారని మనకు తెలుసు. అయినా, ప్రణాళికలలో వ్యవసాయానికి ఇవ్వదగిన ప్రాధాన్యం ఇవ్వలేదు. ప్రణాళికనుంచి ప్రణాళికకు వ్యవసాయపు ప్రాధాన్యం తగ్గుతూ వచ్చింది. దీర్ఘ కాలానికిగాని ఫలితానికి రాని భారీ పరిశ్రమలపై హెచ్చుగా పెట్టుబడులు పెట్టడం జరిగింది. ఇది ఇన్‌ఫ్లేషన్‌కు, ధరల పెరుగుదలకు దారితీసింది. దీనికితోడు పబ్లిక్, ప్రయివేట్ రంగాలలోని పరిశ్రమల ఉత్పత్తి శక్తిని పూర్తిగా వినియోగించుకోలేకపోవడం జరిగింది. అయినా, ప్రణాళికలలో పరిశ్రమలపై కొత్త పెట్టుబడులకే ప్రాధాన్యం. ఇప్పటికీ ఇంతే జరుగుతున్నది.

ఈ పరిస్థితిలో మార్పు రానంతవరకు మన ఆహార రంగం సంతృప్తికరంగా అభివృద్ధి చెందగల అవకాశం లేదు. రెండు మూడేళ్ళ కొక సారి తీవ్ర క్షామ పరిస్థితి ఏర్పడడం, తాత్కాలికంగా ఏవో ఉపశమన చర్యలు గైకొనడం, ముఖ్యంగా విదేశ సహాయాన్ని అర్థించడం, కరవు పనులకు కోట్లకొలది రూపాయలను వెచ్చించడం, హడావిడిగా చౌక దుకాణాలను ప్రారంభించడం, లేదా కొన్ని భావులు త్రవ్వించడం — ఇంతే తప్ప మన వ్యవసాయరంగాన్ని శాశ్వతప్రాతిపదికపై స్వయంపోషకంగా పునర్నిర్మించడానికి గట్టి ప్రయత్నం జరగలేదు. మన ప్రణాళికా వ్యవస్థలోనే మార్పు వస్తే తప్ప ఇట్టి ప్రయత్నం జరగగల అవకాశం లేదు

ఇటీవలి వర్షాలవల్ల ఖరీఫ్ పంట పరిస్థితి మెరుగైందని, రాబీపంట మరింత ప్రోత్సాహకరంగా వుండగలదని, ఇందుకు తగు చర్యలు గైకొంటున్నామని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం అభయ మిస్తున్నారు. ఇట్టి అభయ ప్రకటనలు ఆహార, వ్యవసాయ శాఖ మంత్రులనుంచి వినడం ఇది మొదటి సారి కాదు. పలుసారు వింటున్నవిషయమే. అయినా, పరిస్థితిలో ఏమాత్రం మార్పు కనబడడంలేదు.

బెంగాల్, అస్సాం మొదలైన రాష్ట్రాలలో ఆకలిచావులు సంభవించినట్టు ప్రతిపక్షాలు ఆరోపిస్తుండగా, అది అసత్యమని శ్రీ జగ్జీవన్‌రాం ఖండిస్తున్నారు ఆకలిచావులను నిర్వచించడం కష్టం. చాలినంత ఆహారం లభించనందువల్ల వ్యాధులు సంభవించి ప్రజలు మరణించవచ్చు. వాటిని ఆకలిచావు లనాలా, వ్యాధుల చావు లనాలా? పేదరికం ఎప్పుడూ వున్నదేనని, ఆహారధాన్యాలు లభిస్తున్నప్పటికి వాటిని కొనుగోలు చేయగల శక్తి లేనందున పేదలు దుస్థితిలో వుండివుండవచ్చునని కూడా శ్రీ జగ్జీవన్‌రాం అంటున్నారు. దీన్ని మాటల గారడీగానే పరిగణించాలి. ఆహారధాన్యాల ధరలు ప్రజలు కొనుగోలు చేయలేనంత హెచ్చుగా వుండడానికి, ఆహారధాన్యాలు లభించకపోవడానికి తేడా లేదు. ఆహారధాన్యాలు నిజంగా పుష్కలంగా లభిస్తున్న పక్షంలో వాటి ధరలు ఎందుకు హెచ్చుతూ పోతాయి?

ఆహార రంగం సమస్యలపై అఖిల భారత స్థాయిలో ప్రతిపక్షాలతోసహా అన్ని వర్గాలకు ప్రాతినిధ్య మిస్తూ ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్టు శ్రీ జగ్జీవన్‌రాం రాజ్యసభలో చెప్పారు. ప్రతిపక్షాల విమర్శల తీవ్రతను ఏటో విధంగా తగ్గించడానికి ఈ సలహా సంఘం ఏర్పాటు ఉపయోగపడగలదేమోగాని, అంతకంటె దాని నుంచి పెద్దగా ప్రయోజనాన్ని ఆశించలేము. ఆహార ధాన్యాలను ధారీమెత్తున నేకరించడం, వాటిని ప్రజలకు సరసమైన ధరలకు విక్రయించడానికి సమర్థమైన పంపిణీ యంత్రాంగాన్ని ఏర్పాటుచేయడం—ఇవీ తక్షణం జరగవలసిన పనులు.

అనుమతిలేకుండా మిగిలిపోయిన ఇరిగేషన్ ప్రాజెక్టులు

రాష్ట్రాల మధ్య నదీజలాలపై వివాదాల ఫలితంగా

న్యూఢిల్లీ, నవంబరు 27— రాష్ట్రాల మధ్య వివాదాల ఫలితంగా కేంద్ర జల, విద్యుత్ కమిషన్ ఎట్టి నిర్ణయం చేయకుండా నూరుపైగా ఇరిగేషన్ ప్రాజెక్టులు మిగిలి వున్నాయని నేడు రాజ్యసభలో వ్యవసాయం, ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ కె. ఎస్. సింగ్ తెలియజేశారు.

శ్రీ సింగ్ కవితపూర్వక సమాధానంలో గోదావరి, నర్మద జలాల వివాదంలో రాష్ట్రాలమధ్య ఏర్పడినవివాదాలను పరిష్కరించడానికి ట్రిబ్యునల్స్ నియమించామైనవని వాటి విచారణ చురుకుగా కొనసాగుతున్నదని తెలిపారు.

ఇతర నదీజలాల విషయంలో అయా రాష్ట్రాలు తమ మధ్య వివాదాలను రాయబారాల ద్వారా పరిష్కరించుకొనడానికి ప్రయత్నిస్తున్నవని. ఇట్టి వివాదాలను సామరస్యంతో పరిష్కరించడంలో కేంద్రం కూడా తన పలుకుబడిని వినియోగిస్తున్నదని ఆయన తెలియజేశారు.

"గోధుమ టోకు వర్తకాన్ని తిరిగి స్వాధీనం చేసికొనే తలంపులేదు"

రాజ్యసభలో మంత్రి శ్రీ షిండే ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 27— గోధుమ టోకు వర్తకాన్ని తిరిగి స్వాధీనం చేసికొనాలన్న తలంపు ప్రభుత్వానికి ప్రస్తుతం లేదని నేడు రాజ్యసభలో వ్యవసాయం ఇరిగేషన్ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే తెలియజేశారు

శ్రీ హెచ్. డి. మాలవీయ అడిగిన ప్రశ్నకు మంత్రి బదులు చెబుతూ. ఆహార సమస్య పరిష్కారానికి ప్రభుత్వ యాజమాన్యాన్ని బాణీలం జరపడం ఒక్కటే మార్గం అని భావిస్తే ఆహారధాన్యాల లోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసికొనే కార్యక్రమాన్ని కొనసాగించడానికి ప్రభుత్వం వెనుకాడబోదని వుండేదికాదని, కాని, పెక్కు సందర్భాలలో అదిసులభం కాదని మాత్రమే కాక అవరణ సాధ్యంకాదని కూడా అనుభవంద్వారా ప్రభుత్వం తెలుసుకున్నదని వివరించారు.

కొందరు సీనియర్ కేంద్ర మంత్రులు పర్యేవు రాష్ట్రాలకు వెళ్ళి గోధుమ నిల్వలను ప్రభుత్వానికి అమ్మరాదని పెద్ద తరగతి రైతాంగములకు బోధించారని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ నిరేన్ ఘోష్ చేసిన ఆరోపణను మంత్రి ఖండించారు. అది పూర్తిగా కల్పిత అని మంత్రి అభివర్ణించారు. ఇండియా ప్రభుత్వంలో ని ప్రతి ఒక్కరు అధికార విధానాన్ని అమలుపరచడానికి ప్రయత్నం చేశారని, అయితే తాము నూటికి నూరుపాళ్ళు విజయాన్ని వాదించలేకపోయామని మంత్రి తెలియజేశారు.

అక్రమ నిల్వలను వెలికితీసే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించాలని ఆయన కోరారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ యూనస్ సలీమ్ కొన్ని రాజకీయ పక్షాలు ఆహార ధాన్యాల నిల్వలను విముదలచేయవలసని వ్యవసాయదారులకు బోధించి, ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రొక్యూర్‌మెంట్ విధానానికి ప్రతిబంధకాలు కల్పిస్తున్నాయని ఫిర్యాదుచేయగా సభలో అనవసరమైన రభస సృష్టించరాదని చైర్మన్ శ్రీ బి. డి. జెట్టి కోరారు సభ్యుడు సమాధానాన్ని అందజేసినందుకు సభాధ్యక్షుడు తన సంతృప్తి ప్రకటిస్తూ, ఆయన లేవనెత్తిన అంశానికి మంత్రి సమాధానమివ్వనవసరం లేదని నిర్ణయించారు.

అంతట మంత్రి శ్రీ షిండే తన సమాధానాన్ని కొనసాగిస్తూ, ధాన్యం లెవీకి అనుకూలంగా దేశంలో ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని కోరారు.

ప్రొక్యూర్‌మెంట్‌ను అధికతరం చేయడానికి ప్రభుత్వం పెక్కు చర్యలను తీసికున్నదని ఆయన చెప్పారు. రైతులకు గిట్టుబాటుధర లభించేటట్టు చూడడం, వ్యవసాయదారుల నుంచి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయడం, ఎరువుల పంపిణీతో ప్రొక్యూర్‌మెంట్‌ను ముడిపెట్టడం వ్యవసాయదార్లపై మిల్లర్లపై లెవీ విధించడం, ఉత్పత్తిదార్లు, వర్తకులవద్ద వుండే ధాన్యం నిల్వలకు పరిమితి నిర్ణయించడం ఈ చర్యలలో భాగమని మంత్రి పేర్కొన్నారు.

గోధుమ సేకరణ

1974—75 రాబీ మార్కెటింగ్ సీజన్‌లో అక్టోబరు ఆఖరువరకు దాదాపు 18.51 లక్షల టన్నుల గోధుమను సేకరించడం జరిగిందని. అందులో 9.88 లక్షల టన్నులను కొనుగోలు చేయడం ద్వారా పంజాబ్ అగ్రస్థానాన్ని పొందిందని. ఖరీఫ్ పంట కాలంలో కూడా పంజాబ్ పది లక్షల టన్నులకుపైగా గోధుమను సమకూర్చగలిగిందని మంత్రి ప్రకటించారు.

గోధుమ పంటను సంప్రదాయరీత్యా పండించని ప్రాంతాలలో కూడా ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం తగు ప్రోత్సాహమిస్తున్నదని. తూర్పు ప్రాంతంలో గోధుమను రెండవ పంటగా చేయడానికి కృషి జరుగుతున్నదని శ్రీ షిండే చెప్పారు.

గోధుమ రైతులకు సరసమైన ధర లభిస్తున్నందున ధరల విషయంలో ఎట్టి సమస్యలు ఉత్పన్నం కాబోవని ఆయన అన్నారు.

42.73 లక్షల టన్నుల ఆహారధాన్యాల కొనుగోలు

1973—74 సంవత్సరపు ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో అక్టోబర్ ఆఖరువరకు ప్రభుత్వ సంస్థలు 42.73 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సేకరించాయని. అందులో 3.88 లక్షల టన్నుల ముతక ధాన్యాలుకూడా కలవని నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా వ్యవసాయ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే ప్రకటించారు.

మరొకప్రశ్నకు మంత్రి బదులు చెబుతూ నియ్యం వివయంలో ప్రొక్యూర్‌మెంట్ లక్ష్యాలు పూర్తిగా సాధించలేక పోయామని ఒప్పుకున్నారు. అయితే విడుదికంటే ఈ ఏడాది అదేకాలంలో నియ్యాన్ని హెచ్చుగా సేకరించడం జరిగిందని ఆయన చెప్పారు. ముతకధాన్యాల విషయంలో సంవత్సరం మధ్యలో రాష్ట్రాలమధ్య రవాణాపై నిర్బంధాలను తొలగించిన కారణంగా ప్రొక్యూర్‌మెంట్ లక్ష్యాలు దాదాపు అసాధ్యమైనవిగా మారిపోయాయని ఆయన తెలిపారు.

పుదుచ్చేరిలోని ప్రసిద్ధమైన రొమాన్ రోలాండ్ లైబ్రరీలో ప్రాచీన గ్రంథాలను భద్రపరచడానికి మైక్రో ఫిల్మ్ యూనిట్‌ను వచ్చే ఏడాదిలో ఏర్పాటుచేయనున్నారు.

గార్నియాలో సైనిక స్థావరం నిర్మాణానికి నిధుల రద్దు

అమెరికా సెనేట్ కమిటీ నిర్ణయం

వాషింగ్టన్, నవంబరు 27— హిందూ మహా సముద్రంలోని గార్నియా దీవిలో సైనిక స్థావరం నెలకొల్పడానికి అమెరికా ప్రతినిధుల సభ నిధులను కేటాయించగా, ఆ స్థావరానికి కేటాయించిన నిధులను సెనెట్ అప్రోప్రియేషన్స్ కమిటీ రద్దు చేసింది.

గార్నియాలో సైనిక స్థావరం నెలకొల్పడానికి ఉద్దేశించిన బిల్లుపై అమెరికా ప్రతినిధుల సభ సెనెట్‌ల మధ్య విభేదాల కారణంగా, దాని భవిష్యత్తు ఈ వరకే అనిశ్చిత పరిస్థితిలో పడింది.

గార్నియాలో సైనిక స్థావరం నిర్మాణానికి అమెరికన్ కాంగ్రెసు ఉభయ సభలు అనుకూలంగా ఓటు చేసినప్పటికీ, బిల్లుకు తోడిపుచ్చినట్లు తలస్తున్నది. అమోదం లేకుండా ప్రభుత్వం ఆ స్థావరాన్ని నెలకొల్పడానికి అవకాశంలేదు

గార్నియాలో సైనిక స్థావరం విస్తరణకు ఉద్దేశించిన 13 కోట్ల రూపాయలతో సహా సైనిక స్థావరాలకు 2250 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతినిధులసభ 341—33 ఓట్లతో అమోదించింది.

అయితే, సెనెట్ అప్రోప్రియేషన్ కమిటీ రహస్య సమావేశం జరిపి గార్నియా స్థావరానికి కేటాయించిన నిధులను రద్దుచేసింది.

హిందూమహా సముద్రంలో పోయిపెట్ నౌకల ఉనికి పెరిగిన కారణంగా గార్నియా దీవిని విస్తరించవలేయాలన్న ప్రతిపాదనను అమలుజరపడం కష్టంకాగలదని శ్రీ సత్యనారాయణరావు పోదాహరణంగా విశదీకరించారు.

"పీసారాదనకే నిధులులేవే. ఇంకెక్కడి అభివృద్ధి?" అని శ్రీ సత్యనారాయణ తమ ఆవేదనను వెలిబుచ్చారు.

పంచాయతీరాజ్ వ్యవస్థలో ఏవేని అవకతవకలు జరుగుతుంటే, అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని ఆయన చెప్పారు.

శ్రీకాకుళం జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పి. రాజశేఖరం. మరి 20 మంది సమితి అధ్యక్షులుకూడా సభలో మాట్లాడారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబరు అధ్యక్షులు శ్రీ ఎం. యతిరాజారావు నివేదికను కాసనసభ్యులు శ్రీ సూర్యనారాయణరాజు వివరించారు రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ సెక్రటరీ శ్రీ టి. రాజరత్నం కూడా సభలో పాల్గొన్నారు.

శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల కలెక్టర్లు శ్రీ మువివెంకటస్వయ్య, శ్రీ కె. జయరామరెడ్డి, శ్రీ రంగాచారి, పెక్కుమంది కాసనసభ్యులు, కాసనమండలి సభ్యులు, సమితుల అధ్యక్షులు, పంచాయతీల సర్పంచ్‌లు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు సమ్మేళనంలో పాల్గొన్నారు.

విశాఖ జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ సాగి సీతారామరాజు తొలుత సదస్యులకు స్వాగతం పలుకుతూ పంచాయతీరాజ్ వ్యవస్థవల్ల ప్రభుత్వంలో ఎందుగు తగు గౌరవంలేదో తమకు అర్థంకావడం లేదని అన్నారు. పరిషత్తులను గౌరవించకుంటే వీటిని రద్దుచేయవచ్చునని ఆయన సలహా ఇచ్చారు.

కాళోజీ కవితలోని మచ్చుతునకలు

"కైదబేత మేల్కొల్పుకున్న కాళోజీ కాయమువాలింక" అన్నారు కాళోజీ. తన కవిత్వం ఎందుకోసం అనే నిర్ణయం చేసుకోకుండా రచనలుచేసే కవి ఎవరూ తన వ్యక్తిత్వాన్ని విరూపించుకోలేరు. కవిత్వం ఎందుకు? దాని ప్రయోజనాలేమిటి? అనే ప్రశ్నకు సవాలక్ష సమాధానాలున్నాయి. ఆ ప్రయోజనాలలో ఏదిప్రధానం, ఏది అనుషంగికం అనే మీమాంస ప్రతి యుగంలోను జరుగుతూనే వుంది. ఆ సమాధానం ఆ యుగావసరాలనుబట్టి వుంటూ వున్నది. ఆధునిక యుగంలో కవిత్వం ప్రయోజనం ఎవరెన్ని చెప్పినా సమాధాన్ని మేల్కొల్పి, మంచిపైపు నడిపించడం అనేది నిర్వివాదమైన అంశం. సమాజానికి హితం బోధించలేనిదేది సాహిత్యం కాదు. కవిత్వం అనలే కాదు, కాళోజీకి ఈ విషయంలో నిర్దిష్టమైన అవగాహన ఉంది. అందుకే ఆయన ఆధునికకవి. సార్వకాలిక కవికూడా కాగలుగుతున్నారు. కాళోజీ చేసిన ప్రతిజ్ఞ ఆశ్చర్యకరమైనది. తన జీవిత ప్రయోజనమే కవితా రచన. కవితా ప్రయోజనం మేల్కొల్పడం.

దేశభక్తి, వర్గాల పోరాటం, లోకంలో జరుగుతున్న దగాలు, సామాజిక వ్యత్యాసాలు, కర్షకుల ప్రాధాన్యం, మన స్త్రీత్వాలు, హృదయమాలిన్యాలు, మంచిచెడ్డలు, హృదయాన్ని కోరిపెట్టే పట్టాలు-ఇలాంటివన్నీ కాళోజీకి కవితావస్తువులే.

కాళోజీ గేయాలు రచించినట్టుంటుంది అవేశంతో పలుకుతూ పుస్తకాలు వుంటాయి. అందుకే అదున ప్రతి గేయపాదం ఒక సామెతలాగా స్థిరపడుతుందా అనిపిస్తుంది.

లోకపరిశీలన

లోకాన్ని పరిశీలిస్తాడు కాళోజీ. ఆ పరిశీలన భావకవుల పరిశీలనలాంటిదికాదు



సమాజంలో ని అన్నివర్గాలలోని దౌర్యంను ఎగిరిపడాలా? ఎక్కడైనా లోపం కనిపించిందా పూరుకునే రకం కాదు. ఇది ఇలా ఎందుకుందిరా ఎందు కిలా జరుగుతున్నదిరా అని ధైర్యంగా ప్రశ్నిస్తాడు. అవసరమైతే అధిక్షేపిస్తాడు. అసలు అధిక్షేపమే అయ కవిత్వం. వేమన లోకాన్ని పరిశీలించి సత్యాలను ఎలా వ్యంగ్య దర్పణంలో చూపించాడో అధునికలోకాన్ని అలా పరిశీలించి, అద్భుతమైన సత్యాలను అందరికి కనిపించేంత ఎత్తుగా ఎత్తి చూపిస్తాడు అతనుదాహరణ కాళోజీ.

భావ కవులలో బసవరాజు అప్పారావు గేయాలలోని సౌకర్యం, ప్రసాద గుణం మళ్ళీ కాళోజీ రచనలలోనే కనిపిస్తాయి గురజాడ అప్పారావు ఏ తేడా తెలుగు కోవం. దేశప్రజలందర్నుంచి కొవం, మానవత్వం కోసం ఉద్యమం లేవనెత్తాడో దానిని సరిగా అర్థం చేసుకుని, ఆ దారిలో నడిచిన అభ్యుదయ కవులలో కాళోజీకే అగ్రతాంబూల మివ్వవలసి వుంటుంది.

కాళోజీలో సమాజంపై దండెత్తి విమర్శ చేసి, చివాట్లు వేసే పెద్దతనమేదో పొడుచుకు వచ్చి కనిపిస్తూ వుంటుంది. ఒక అసంతృప్తి, ఒక ఆవేదన, జాతిరక్షకుల ఒక దార్యత, నిద్రపోయే పిల్లలను మేలుకొల్పే కేకలు కాళోజీ కవిత్వంలో మనకు స్పష్టంగా వినిపిస్తాయి.

ప్రజాస్వామ్యంమీద విశ్వాసం, నిరంకుశత్వంమీద జుగుప్స ఈయన ఖండికలలో వినిపించే నిశ్వాసరావాలు.

"నా గొడవ" అని కాళోజీ తన కవితా సర్వస్వానికి పెట్టిన హ్రస్వనామం. ఇలా పేరు పెట్టడంలోనే కాళోజీ వ్యక్తిత్వంలో వున్న తెలుగుతనం. ఆయన కోరుకునే ప్రజాస్వరూపం కనిపిస్తాయి. అవన కవిత్వమంటేనే కవి గొడవ. ఆత్మాశ్రయమైనా, పరాశ్రయమైనా సాహిత్య మంతా ఆ సాహిత్యస్రష్ట మనోలో కాన్ని ప్రతిబింబించేదే అవుతుంది. కాళోజీ మనోరథమంతా "నా గొడవ"లోనే వుంది. ఈ ప్రపంచానికి. ఆయనకు జరిగే యుద్ధమే నా గొడవలో వినిపిస్తుంది.

కాళోజీ గేయాలలో జానపద వాఙ్మయ ధోరణి విస్పష్టంగా కనిపిస్తుంది. అనలు కొన్ని గేయాలు తరితరాలుగా మనజాతి తదువుకుంటూ నవున్న గేయాలేమోఅన్నంత భ్రమ కలిగిస్తాయి. తెలుగు పలుకుబడి అంతగా కాళోజీ రచన కెక్కి నాట్యంచేసిందన్నమాట.

"అన్నపూరానులు ఒకచోట
ఆకలి మంటలు ఒకచోట
సంపదలన్నీ ఒకచోట
రంపెడు బంగం ఒకచోట"

కాళోజీ వేసే ప్రశ్నలు సమాజం గుండెలలో గ్రుచ్చుకుంటాయి. ఆంధ్రత్వం గురించి మహాపట్టుదలవున్న మనిషి కనకనే ఇలా నిలదీసి అడుగుతాడు నిర్మొహమాటంగా.

"అన్యభాషలువేర్చి ఆంధ్రంబు రాదంచు పకిలించు ఆంధ్రుడా! భావదెందుకురా!"

కాళోజీ చిత్తశుద్ధి అనేక గేయాలలో మెరుస్తూ కనిపిస్తుంది. "అవనిపై జరిగేటి అవకతవకలు జూచి ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు" అని అక్రోశిస్తాడు కాళోజీ.

కర్షకుని అభినందించడంలో కాళోజీ వైలక్షణ్యం ప్రదర్శిస్తాడు. కర్షకుని కష్ట పడలకపోతే ఈ నాగరికత లేదని హెచ్చరిస్తాడు. "కందిచు కయ్యాలు కవి రాజు కావ్యాలు కర్షకా! నీ కష్ట కవిలినన్నాళ్లే" అంటూ వ్యాఖ్యానిస్తాడు.

కాళోజీ కవిత్వం ఇంట్లోనూ చదువుకోవచ్చు. సభలలోనూ చదవవచ్చు. దానికి వ్యాఖ్యానం అక్కర్లేదు అనలు సభలలో ముఖ్యంగా ప్రజామహాసభలలో ప్రజలను ఉత్సాహపరిచే, కదిలించే, కర్తవ్యానికి పురికొల్పే కవిత్వం ఏదైతే వుందో అదే ప్రజా కవిత్వం. "ఇంకెన్నాళ్ళు" వంటి ఖండికలు ఉజ్జ్వలమైన ప్రజాకవితా ఖండాలు. "దొంగలు దొంగలు ఊపు పంచుకొని దొరలై వెలిగేదెన్నాళ్ళు... నగటి దోపిడిల నాగగలేని ప్రభుత్వముంటే దెన్నాళ్ళు" అని సవాలు చేస్తాడు.

కాళోజీ ఆత్మ విశ్వాసం, అహంభావం మనకు ముచ్చట గొల్పుతాయి. అవి ప్రగల్భాలుకావని అనిపిస్తుంది. ఔచిత్యం వున్నచోట అహంభావం కూడా అందంగానే వుంటుంది. "కలముపోటున కదపలకలని కావ్యగాన మింకెన్నాళ్ళు కాళోజీ కవి కైతలు విడియు కదిలకుండురింకెన్నాళ్ళు"

కాళోజీ కలానికి తిరుగుబాటు తత్వం ముఖ్య లక్షణం. వీరుడి లక్షణాలున్నవాడే కవిత్వాన్ని ఆయుధంగా వాడగలడు. ఆ తిరుగుబాటులో మందిలింపుకూడా వుండడం కాళోజీ విశిష్టత. అందులో కాళోజీ వంచు మనం కనిపిస్తుంది. తిరుగుబాటు కవుల్లో సాధారణంగా అవేశమేకాని నియంత్రణ కనిపించదు. "ప్రజలనుహింసించు ప్రభువు మాకేల పరియింప భక్షింప వనరాజు లేదా?" రాజును వనరాజుతో పోల్చడం అలంకార ధ్వని. "ప్రజాశక్తిపై వందెము వేసిన ప్రభుత్వ మేమాటగ పల్చున్" అంటూ "నివురుగప్పిన నిప్పును ఊదిన కందివెలిగి నింగిని ముట్టున్ దేశాలకు గీదల వోలిక పెదలపై పిడుగయిరాలున్" అని పదిచిత్రాలతో తియ పెడతాడు. చివరికిదాలా తీవ్రంగా కానే రంగంమీద నిల్చి భస్మ మొనర్చే వరకు మలి బొందిన భస్మాసురుడే భస్మంబాయెన్ కాయన్నది కని కాళోజీ కవి కైతలవల పూటుగ చెప్పన్" అని హెచ్చరిస్తాడు.

వీరగంధం గల హృదయంతో తిరుగుబాటును ప్రబోధించే మరో ఖండిక "కాటేసి తీరాలె" ఇందులో కవి ఒక రసోన్మాదిగా గొదరిస్తూ "మన కొంపలార్చిన మన స్త్రీల చెరచిన మన పిల్లలను చంపి మనల బందించిన మానవాధములను మండలధీశులను మరలపోకుండగ గురుతుంచుకోవాలె కవి ఆరిపోకుండ బుసకొట్టుచుండాలె కాలంబు రాగానే కాటేసితీరాలె" అని ఆవన్యసిస్తాడు. ఉద్యమం లేవదీస్తాడు. ఉసికొల్పుతాడు. ఇందులో కవి ఆవేశం వ్యక్తమవుతుంది.

కాళోజీవంటి ప్రజా కవులు నూటికొకడుంటారు. అలాంటి కవులే కావాలి లోకానికి. లోకం తన కంతస్తితి దేన్ని బాటాలనుకుని. మాటలు చాలక మాటాడకూడుకుంటాడో దాన్నే మామూలు మాటలలో అనేయ గల యుక్తి కాళోజీ కుంది. ప్రజల ప్రతినిధిగా ఘోషిస్తాడాయన. కాళోజీ అనే పేరు అధ్రానమైన కవిత్వమే ప్రధానమైపోతుంది. అసంఖ్యాకులైన ప్రజా కవులు తమ గీతాలలోనే ఈ నాటికి జీవిస్తున్నారు. అలాగే కాళోజీ కూడా కవిత్వం పాటున బతుకుతూనే వుంటాడు. ప్రజా కవిత్వం అంటేనే చిత్రమైనది. పండిత కవిత్వానికి వలె దానికి ప్రత్యేక హక్కులు వుండవు. ఈ కవిత్వం సర్వస్వామ్య సంకలితం అని ప్రకటించుకొనే అవసరం ప్రజాకవికి లేదు. ఇది నా అనుమతి లేనిదే జరుగరాదు అనే ప్రకటనను ప్రజాకవి సమ్మతించడు. లోకుల ముఖాలే ప్రజా కవితకు బాణాగారాలు. ఉజ్జ్వలకలాంటిదే మహాకవిత్వం. కాళోజీ ఆ దృష్టితోనే మహాకవి

కాళోజీ కవితారూపాలలో మాత్రాత్మం దన్నుల ప్రధానం. అయినా ఆయన వచన పద్యాన్ని కూడా వచనం చేయగలరనయితే మాత్రాత్మందన్నులు ఎంత హాయిలో నడవగలవో "కోకిల" వంటి ఖండికలు చెబుతాయి. 'సరస్వతీ భక్తులారా' అనే ఖండిక వచనపద్యానికి అవసరమైన మరొక రూప జిగిసి, దిగిసి, రావనాశక్తి సంపదను చేతులెత్తి చూపిస్తుంది.

కాళోజీ కవితలనిండా సూక్తి వైచిత్రి, సూక్తి విన్యాసం, సత్య సూక్తులు బాగా కనిపిస్తాయి.

హాస్యం ఉట్టిపడే భావాలను విన్యసించడంలోను కాళోజీ ఎత్తులెరిగినవాడే. "ఖర" నామ సంవత్సరంమీద వ్రాసిన వచన గీతంలో "గాడిదిల్ని" ఎంత అపహాస్యం చేసి పారేశాడో చూడండి.

మానవతావాది కాళోజీ. అత్యమైన మానవుడి అనుభూతులు, ఆవేదనలు కాళోజీ తనదిగానే చిత్రిస్తూ "నరుడ నేను, నరుడ నేను" అని ఘోషిస్తూ రచిస్తాడు

"సాగిపోవుచు ప్రతుకు ఆగిపోవుచె దావు" అని "ఉదయం కానే కాదనుకోడం నిరాశ ఉదయించి అట్లానే ఉంటుందనుకోడం దురాశ" అని సామాన్య వదాలతోనే అసామాన్యభావాలు చెప్పగలగడం నిజమైన శిల్పం.

ఇరంకా ఎవరి గొడవ?
కాళోజీ గొడవ
కాదు
ప్రజల కోసం నడిపే కవిత్వం వదవ.

రిపోర్టర్ సత్యం

ఇవాళ మనం కిరసనాయిల్ తెచ్చుకోవలసిన రోజు. మీరు బంద్ ప్రకటించేముందు నాతో సంప్రతించి వుండవలసింది.

ప్రధానమైన అమెరికన్ ప్రచురణ సంస్థపై దావా

వాషింగ్టన్, నవంబరు 27— ఫ్రి టి ఫ పబ్లిషర్స్‌తో కుట్రచేసి ప్రపంచ బుక్ మార్కెట్లను పంచుకుంటున్నారని ఆరోపిస్తూ ప్రధానమైన అమెరికన్ పబ్లిషర్స్‌పై అమెరికా ప్రభుత్వం దావా వేసింది.

విశాఖ డైరీ

సిటీబస్సులలో ప్రయాణీకుల పాట్లు

దినదినాభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరంలో పట్టణ పరిధులలో సిటీబస్సులలో ప్రయాణం ఒక సమస్యగా పరిణమించింది. జనాభాకు తగినన్ని బస్సులు లేవు. పురపాలక సంఘం పరిధిలో పట్టణంలో అన్ని ప్రాంతాలకు సిటీబస్సులుపోవు. ఉదాహరణకు. పట్టణం మధ్య నుంచి సుమారు నాలుగు మైళ్ల, సిటీబస్సు రూటు రోడ్డుకు నాలుగు ఫర్లాంగుల దూరంలో వున్న దేవాడ్రి గడ్డపేటకు సిటీబస్సులు లేవు. అలాగే, ఎం. ఎ. డి. ప్రాంతానికి, మరికొన్ని ఇతర ప్రాంతాలకు కూడా సిటీబస్సు రూట్లులేవు. సుమారు అయిదు లక్షల జనాభాగల విశాఖపట్టణంలో 90 సిటీబస్సులు వున్నాయి. ఇవన్నీ ప్రయివేటు యాజమాన్యంలో నడుస్తున్నాయి. వీటిలో ఎప్పుడూ అయిదు బస్సులకు తక్కువకాకుండా మరమ్మత్తులో వుంటాయి.

చాలా సిటీబస్సులు నిర్దిష్టకాలంలో బస్సుస్టాండులకు చేరవు. కొన్ని రూట్లలో ప్రయాణం చేసేవారు గంటల తరబడి సిటీబస్సులకోసం వేచివుండవలసి వస్తున్నది. ఈ రూట్లలో బస్సులువస్తే మాత్రం ఒకదాని తరువాత మరొకటి వస్తూవుంటాయి. అందుచేత బ



అంతర్జాతీయ పాడి పరిశ్రమ సహకార సమాఖ్య సంవత్సరంలో డిసెంబర్ 2వ తేదీనుండి జరుగనున్న 25వ పైసా విలువగల తపాలాబిళ్ళ

భారత చలన చిత్రాల ఎగుమతి సంస్థ రద్దు

ప్రభుత్వంయోచిస్తున్నట్లులోకసభలోమంత్రివెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 27—ప్రయోగాత్మకంగా ఏడేండ్లపాటు కొనసాగిన భారత చలనచిత్రాల ఎగుమతి సంస్థను మూసివేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు లోకసభలో తెలియజేశారు.

తన కార్యకలాపాలలో పోటీతత్వం అధికంగా, కొత్తగా జాతీయ చిత్రాలు అభివృద్ధి పథంలో నెలకొల్పే పనులు పరిశీలనలో వున్నట్లు ఆయన ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పి. కె. చంద్రప్పన్‌కు సమాధానంగా చెప్పారు.

చలనచిత్రాల ఎగుమతి సంస్థను మరి వున్న మూడు మంత్రిత్వ శాఖల పథకాలు సమీక్షించి తమ సంస్థ కేటాయింపులకంటే ఎక్కువగా పోటీతత్వం సంస్థ అవుతుందని శ్రీ వి. ఎం. తారకీ చేసిన ప్రశ్నకు, లాభనష్టాల దృష్ట్యా ఏ రంగంలో పోటీతత్వం ఉందో అక్కడ ప్రభుత్వ పాత్ర తగ్గుతుందని ఈ మంత్రి చెప్పారు.

ఈ కేటాయింపు పరిమితులకే అంకితం చేసి, ఆ శాఖ వ్యాప్తికి ఆయన చేసిన కృషిని ఎత్తుపుమని కోరుతూ కొనియాడారు.

ఉద్యోగుల చేసిన అవినీతి ఏ పేరిక అందుకు విరుద్ధంగా వుందా అని ప్రశ్నించారు.

వ్రాతపనిలో ఏవేడిక తమిళ తర్వాత చర్య తీసుకోలేదనే మంత్రి చెప్పారు.

శ్రీ సుబ్రదేవ్‌ప్రసాద్ ప్రధాన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ ధర్మసేరీ నిన్న ఇచ్చిన ప్రకటనలో, 0.26 లక్షల విలువ చేసే 21 కళా చిత్రాలు దొంగ రవాణా అవుతుండగా పట్టుకున్నట్లు తెలిపారు.

ఈ అక్రమ వ్యాపారంలో ప్రభుత్వ ఉద్యోగులెవరికీ సంబంధం లేదని ఆయన చెప్పారు.

"నాగ్" అనే చిత్రాన్ని దక్షిణాఫ్రికాకు అక్రమంగా రవాణా చేయడం గురించి రెస్నూ ఇంటర్‌పోల్స్ కూడా పరిశీలిస్తున్నదని, తుది నివేదిక అందలేదని మంత్రి వివరించారు.

ఇండియా, పోర్చుగల్ దౌత్య సంబంధాలు

న్యూఢిల్లీ, నవంబర్ 27— వచ్చే నెల మూడవ వారంలో పోర్చుగీస్ విదేశాంగ మంత్రి డాక్టర్ మారియో సోయిరెస్ ఇండియా సందర్శించనున్నారు. రెండు దేశాల మధ్య దౌత్యసంబంధాలు ఏర్పాటుకు గురించి తుదినిర్ణయం గైకొంటారు.

భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ పోర్చుగీస్ విదేశాంగ మంత్రి అహ్వానంపై విచ్చేయ వస్తారు.

వచ్చే నెలలో మూడు నెలలలో ఇండియా, పోర్చుగల్‌ల మధ్య దౌత్యసంబంధాలు ఏర్పడవచ్చు.

అస్సాంలో పోలీసు కాల్పులు

గౌహతి, నవంబర్ 27 —అస్సాంలోని గాయల్పూరా జిల్లాలో కొత్తగా ఎట్టణ సమీపంలో హింసాయుత చర్యలకు దిగిన గిరిజనులను చెదరగొట్టడానికి పోలీసులు మొన్న అతివారంగాను జరిపిన కాల్పులలో ఒకరు మరణించారు. ఏడుగురు గాయపడ్డారు.

గిరిజనులు పోలీసు స్టేషన్‌పై విల్లంబులతో దాడిచేసి, పలు ఆయుధాలను కాజేశారు. పోలీసులు గాయపడ్డారు.

పార్లమెంటు విశేషాలు

సెప్టెంబర్ పత్రికకు తిరిగి అడ్వర్‌టైజ్‌మెంట్లు

న్యూఢిల్లీ, నవంబరు 27— ప్రెస్ కౌన్సిల్ నిర్ణయం నిర్వహణానంతరం సెప్టెంబర్, ప్రజాస్వామ్య పత్రికలకు కేంద్ర ప్రభుత్వం తిరిగి అడ్వర్‌టైజ్‌మెంట్లు ఇవ్వడం వల్ల కేంద్రం సంతృప్తి పరచినట్టు నేడు లోకసభలో సమాచార శాఖ సహాయ మంత్రి శ్రీ రుద్రదేవ్ త్రిపాఠి వెల్లడించారు.

బ్రిటిష్ పత్రికకు హర్యానా ప్రభుత్వం అడ్వర్‌టైజ్‌మెంట్లు పునరుద్ధరించిన విషయం కేంద్ర దృష్టికి వచ్చిందని, "సన్‌రైజ్‌లాండ్"కు 1972 ఫిబ్రవరి నుంచి ప్రకటనలు ఇస్తున్నామని కూడా ఆయన చెప్పారు.

మహిళల ప్రతిపత్తి

మహిళలకు ఇవ్వవలసిన ప్రతిపత్తి గురించి పరిశీలించే సమితి తమ నివేదికను సమర్పిస్తుందని విద్యా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి నేడు రాజ్యసభలో చెప్పారు.

యస్. కె. పి. ఎ. ఎ. హిందూ హైస్కూలు విద్యార్థుల సమ్మె

ఫీనేషన్లను వాపసు చేయాలనే కారణంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 27—పాలిటెక్నిక్ గాంధీనగర్‌లకు చెందిన యస్.కె.పి.ఎ.ఎ. హిందూ హైస్కూళ్ళలోని విద్యార్థులు నిన్నటినుండి సమ్మె చేస్తూ తరగతులకు గైర్హాజరయ్యారు. గాంధీనగర్‌లో గిరిజన హైస్కూలు విద్యార్థులు కూడ తరగతులకు వెళ్ళనట్లు తెలిసింది.

మేనేజ్‌మెంటు విద్యార్థుల దగ్గరనుండి వసూలుచేసిన ఫీనేషన్లను వాపసు చేయాలని, అయా హైస్కూళ్ళకు చెందిన ఉపాధ్యాయులు బలవంతపు విద్యార్థులను సమ్మెకు పురికొల్పుతున్నారు.

దేశంలో విదేశ గూఢచార సంస్థల కార్యకలాపాలపై నిఘా

లోకసభలో హోం మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 27— నిజ ఎలో పాటు దేశంలో విదేశ గూఢచార సంస్థల కార్యకలాపాల విషయంలో ప్రభుత్వం అప్రమత్తతతో వ్యవహరిస్తున్నదని హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు లోకసభలో చెప్పారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ఇండియాలో అమెరికన్ ఉద్యోగులు రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటున్నట్లు తమ దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే వారిని 24 గంటలలో ఇండియానుంచి పిలిపించగలమని వారి గుర్తింపు కార్డు రద్దు చేయగలమని మంత్రి వివరించారు.

యస్. కె. పి. ఎ. ఎ. హిందూ హైస్కూలు విద్యార్థుల సమ్మె

ఫీనేషన్లను వాపసు చేయాలనే కారణంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 27—పాలిటెక్నిక్ గాంధీనగర్‌లకు చెందిన యస్.కె.పి.ఎ.ఎ. హిందూ హైస్కూళ్ళలోని విద్యార్థులు నిన్నటినుండి సమ్మె చేస్తూ తరగతులకు గైర్హాజరయ్యారు. గాంధీనగర్‌లో గిరిజన హైస్కూలు విద్యార్థులు కూడ తరగతులకు వెళ్ళనట్లు తెలిసింది.

మేనేజ్‌మెంటు విద్యార్థుల దగ్గరనుండి వసూలుచేసిన ఫీనేషన్లను వాపసు చేయాలని, అయా హైస్కూళ్ళకు చెందిన ఉపాధ్యాయులు బలవంతపు విద్యార్థులను సమ్మెకు పురికొల్పుతున్నారు.

నటరాజ రామకృష్ణకు నార్వే ప్రభృతుల ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 27— ప్రఖ్యాత నాట్యాచార్యులు, భరత కళాప్రపూర్ణ శ్రీ నటరాజ రామకృష్ణ పదేళ్ళ పర్యటనార్థం బయలుదేరి పోతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ ఏర్పాటు చేసిన సత్కారం ఆదివారం ఘనంగా జరుగనుంది.

ఆర్థిక శాఖ మంత్రి శ్రీ వీరభద్రరావు రెడ్డి సమక్షంలో సభకు అధ్యక్షత వహించారు.

భారత ప్రభుత్వం శ్రీ రామకృష్ణకు నాట్యకళకు ప్రతిపాదిగా ఏడుమంది వారాలు వాడు (ఫ్రాన్స్) నోబెలిస్ట్ ఏర్పాటులలో ఎన్నికచేసి పంపినదిగా అభ్యర్థించింది.

తన జీవితాన్ని నృత్యకళకే అంకితం చేసి, ఆ కళా వ్యాప్తికి అయన చేసిన కృషిని ఎత్తుపుమని కోరుతూ కొనియాడారు.

"ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు శ్రీ రామకృష్ణ దీక్ష ప్రశంసాపత్రాన్ని చదివి, నృత్యంపట్ల ఆయనకు కొన్ని మౌలికమైన అభిప్రాయాలు వున్నాయని అన్నారు.

చలనచిత్రం శ్రీ రామకృష్ణ ఒక పథకంగా తీసుకుని రికార్డు ఎక్కడ అయిపోయిందో, ఆక్కడ నాట్యం ప్రారంభమవుతుందని ఆయన చేసిన ప్రకటనను శ్రీ నార్ల ప్రస్తావిస్తూ, అప్పుడు పెద్ద మాటలుగా అనిపించిన అయా ఎన్నో తన మాటలను రుజువుపరుచుకున్నారని అన్నారు.

నేను వ్యాపారంగా భారతీయ నృత్య కళా కారులు విదేశాలకు పోయి అక్కడి ప్రజలను అలరించుకుని, "రత్నగిరిని ఇంత గెలుస్తున్నారు" అని, శ్రీ రామకృష్ణ ఇంత గెలిచి రత్న గెలవబోతున్నారని శ్రీ నార్ల అన్నారు.

శ్రీ కె. వి. గోపాలస్వామి శ్రీ రామకృష్ణను ప్రశంసిస్తూ పాలిటి, రోడు కళా క్షేత్రంపై విజయం సాధించి వస్తూన్న అభినందనీయుడని వ్యక్తంచేశారు.

శ్రీయుతులు చెరుపల్లి రామమనోహరావు, పాలగుమ్మి విశ్వనాథం, డాక్టర్ పి. ఎస్. ఆర్. అప్పారావు, శ్రీ పి. శ్రీరామమూర్తి, శ్రీ వ్యాపత రాఘవరావు ప్రభృతులు శ్రీ రామకృష్ణను అభినందిస్తూ ప్రసంగించారు.

తొలుత అకాడెమీ ప్రత్యేకాధికారి శ్రీ కె. దాసరెడ్డి అతిథులకు, పలికులకు స్వాగతం చెప్పారు.

ఎలెక్ట్రికల్ ఇన్సులేషన్ సమస్యలపై నవంబరు 28 నుండి మూడు రోజులపాటు జాతీయగోష్ఠి జరగనున్నట్లు బెంగళూరు వార్త.



జకార్తాలో ఇండోనేషియా "మాస్టర్ ఆఫ్ యుద్ధ నౌకను పరిశీలిస్తున్న మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ అల్పపరిశ్రమ మహోత్సవం జరుపుకున్నప్పటి ఫొటో

దేశవ్యాప్తంగా బీహారు ఉద్యమం విస్తరింపు

ప్రతిపక్ష నాయకుల సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 26— తీవ్రమైన అల్లర్లు, సామాజిక కార్యక్రమం ప్రాతిపదికగా సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ బీహార్‌లోని పరిస్థితిని ఉద్యమాన్ని దేశమంతటా వ్యాపింపచేయాలని నేడిక్కడ మిగిసిన నాన్-కమ్యూనిస్టు రాజకీయ ఎత్తుగడ. సామాజిక కార్యకర్తలు, మేధావుల సమావేశం సామాజికపరమైన నిర్ణయాన్ని గైకొన్నది.

అవినీతిపరత ఉద్యమానికి వ్యూహాన్ని రూపొందించేందుకు ఒక జాతీయ సమన్వయ సంఘాన్ని ఈ సమావేశం ఏర్పరిచింది. ఈ సంఘానికి శ్రీ జయప్రకాశ్ అధ్యక్షుడు. ఇది నవంబర్ 28 న ఇక్కడ సమావేశం అవుతుంది.

అంతర్గత సంక్షోభ ఎత్తివేత మధ్య సంపూర్ణ ఆర్థిక కార్యక్రమాన్ని రూపొందించడంలో ఆయా రాష్ట్రాలను ప్రోత్సహించేందుకు ఈ సమావేశం, కార్యక్రమం గురించి వివరాలను అనుసరించి వుంటాయని వీర్కొన్నది. అవినీతిపరులు, ఎగుమతిదారులు, పైరసీకి పాల్పడే వర్తకులను పాలనలో శిక్షించడం కొనసాగుతుంది.

జాతి దిగా ఇలా కలవడానికి, రాజకీయ ప్రత్యామ్నాయ ఏర్పాటుకు సంబంధించిన దాదాపు ఈ సమావేశంలో పాల్గొన్నవారందరూ వ్యక్తంచేశారు కొందరు ఈ ఉద్యమం పూర్తి విప్లవం కొనసాగుతుందని వీర్కొన్నారు.

శ్రీ జయప్రకాశ్ ఈ సమావేశాలలో పూర్తికాలం పాల్గొన్నారు. జనతాదళ్, సంస్థా కాంగ్రెస్, డి. ఎం. కె., బోపాల్ పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ప్రతినిధులు, ప్లోరిగ కమిటీ మాజీ సభ్యులు డాక్టర్ మిస్రా, శ్రీ ముద్గాంకర్, డాక్టర్ రత్న కోఠారి ప్రభృతులు ఈ సమావేశాలకు హాజరైనారు.

వంగవీటి రాధ హత్య కేసు

మూడు అండాసిడర్ రాళ్లు, 6 గుడు ముద్దాయిల పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 27— వంగవీటి రాధ, తనపైన హత్యలకు ఉపయోగించిన కార్లలో ఇన్నటివరకు పోలీసులు మూడు అండాసిడర్ బాల్లను స్వాధీనపరచుకొని వనిలోపోలీసు స్టేషన్‌లో అప్పగించారు.

నేడు బందరు ఎస్.పి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, డి.సి.పి. రామస్వామి కూడా అక్కడికి వెళ్ళి పరిశీలించారు. ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీ

హైదరాబాద్ భద్రతకై ప్రత్యేక సంస్థ ఏర్పాటు

మంత్రి శ్రీ సుబ్బారాయుడు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 27— జంట నగరాలను మరుత్రంగా వుంచుకోవాలని ఏర్పరిచిన ఒక సంస్థను మహారాష్ట్ర గవర్నర్ శ్రీ అలీయావర్ జంగ్, గురువారం నాడు ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహిస్తారు.

ఈ సంస్థ అధ్యక్షుడు, మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ తుల్లా సుబ్బారాయుడు మీడియాతో విలేకరులతో మాట్లాడుతూ, నగరాన్ని పరిశుభ్రంగా వుంచే విషయంలో పౌరుల బాధ్యతలను గురించి ప్రజలకు ఎరుకపరిచే విధంగా పనిచేసే సంస్థ. ప్రభుత్వ సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరిచేందుకు ఈ సంస్థను నెలకొల్పినట్లు తెలియజేశారు.

పారిశ్రామిక, విద్యా, సాంఘిక రంగాలకు చెందిన వ్యక్తులు ఇందులో సభ్యులుగా వుంటారు.

హరిజనులు పేదలకు వత్వరం ఇళ్ళ స్థలాల పంపిణీ

ముఖ్యమంత్రులకు కాంగ్రెస్ అధ్యక్షుల లేఖ

న్యూఢిల్లీ నవంబర్ 27— హరిజనులకు ఇళ్ళ స్థలాలు సత్వరంగా పంపిణీచేయడానికి ప్రణాళికలు వేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రులకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా వ్రాసిన లేఖ గురించి పి.టి.ఐ.కి కార్యాలయం మొన్న పరిశీలించింది.

18 న్యూఢిల్లీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ అధ్యక్షురాలు కోసం నగరా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కార్యక్రమ ప్రణాళిక ఒకటి మొన్న తెలిపింది.

ముఖ్యమంత్రులకు పంపమన్న లేఖలో కార్యక్రమం వివరాలు కూడా పొందుపరుస్తారు

"ప్రస్తుతంలో చైనాతో ఎట్టి ఒప్పందం వుండబోదు"

పీకింగ్‌తో డాక్టర్ కిసింజర్ చర్చలపై వాషింగ్టన్‌లో అభిజ్ఞవర్గాల భావన

న్యూయార్క్, నవంబరు 27— అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ కిసింజర్ చైనా పర్యటన రెండు దేశాలమధ్య సంబంధాలను సంపూర్ణపరచుకొనడానికి ఉపకరించినట్లైతే కాని దీని వలితంగా కొత్త ఒప్పందాలు ఏమీ జరగవని ఇక్కడ అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

తైవాన్ సమస్యపై చైనా, అమెరికాలు మొండివైఖరిని అవలంబిస్తున్నవని, అందువల్ల రెండు దేశాల దౌత్యసంబంధాలను నెలకొల్పుకొనేసమస్య ప్రస్తుతానికి వుండబోదని ఆ వర్గాలవారు చెప్పారు. రెండు దేశాల వారు పీకింగ్, వాషింగ్టన్‌లలో లైజాన్ కార్యాలయాలను ఏర్పాటుచేసుకొన్నారు. అవే ప్రస్తుతం దౌత్యకార్యాలయాలుగా నిర్వహిస్తున్నాయి.

డాక్టర్ కిసింజర్ చైనాలో నిర్వహించిన చర్చలు ఇవి వెలవడినవి. వ్లాడివోస్టాక్‌లో సోవియట్, బ్రెజ్నెవ్‌ల మధ్య జరిగిన శిఖరాగ్ర భేటీ చైనా అభిప్రాయాలను లోబరిచేయడానికి అనుసరించిన పీకింగ్ వ్యూహం.

వ్యాపార సరళిలో కిసింజర్ చర్చలు

పీకింగ్, నవంబర్ 27— డాక్టర్ కిసింజర్ విన్న ఇక్కడ చైనీస్ నాయకులతో మూడున్నర గంటల పాటు చర్చలు జరిపారు. ఈ చర్చలు సౌహార్దాత్మకంగా, వ్యాపార సరళిలో జరిగినట్లు అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

డాక్టర్ కిసింజర్‌తో చైనా ఉపప్రధాని టెంగ్ సియావో-పింగ్ చర్చలు జరిపారు. చౌ ఎన్-లై వారసుడుగా టెంగ్ సియావో పింగ్ ప్రధాని కాగలరని అనుకుంటున్నారు.

అమెరికాతో పూర్తిగా సాధారణ సంబంధాలు నెలకొల్పుకొనాలని కాను వాంఛిస్తున్నట్టు ఇటీవల కొంతకాలంగా చైనా చెబుతున్నది.

బ్యాంకి క్యాషియర్ అరెస్టు

మూడు లక్షల సొమ్ము రాజేసిన నేరంపై

కాబ్రిల్, నవంబర్ 27— బ్యాంకిని మోసగించి మూడు లక్షల రూపాయలను కాజేశాడన్న నేరంపై మొన్న కేంద్ర నేర పరిశోధక అధికారులు అరెస్టుచేసిన వాల్టర్ జిల్లా, సులాన్ బ్యాంకిలోని నెరా వ్యాంకి బ్రాంచి క్యాషియర్‌గా మొన్న కొచ్చిన తీసికొని వచ్చారు.

అతనిని తర్వాత ఇక్కడ అడిషనల్ జిల్లా సెషన్స్‌జడ్జి ముందు హాజరుపరచారు.

ఈ పంచిలుని పేరు లక్ష్మీనారాయణ. అతడు దొంగచేసుకొన్నాడు బ్యాంకిలో అకౌంట్ పెట్టారట. అతడు మరొక రాష్ట్రంలో వున్న ఈ బ్యాంకి బ్రాంచిలు నాలుగింటినుంచి పోర్జరీచేసిన పంపకాలతో మెయిల్‌ట్రాన్స్ ఫర్లద్వారా డిపాజిట్లను మళ్ళించినతర్వాత తన ఏజెంట్లద్వారా అకౌంట్‌ను నడిపాడట. కనిపిన వదునెనిమిది మాసాలలో అతడు అయిదువేలమంచి ఇరవై వేలరూపాయలవరకు వేర్వేరు మొత్తాలలో సొమ్మును బ్యాంకినుంచి తీసికొనడం జరిగినదట.

సావోటామ్ దీవులు

అర్జీర్స్, నవంబర్ 27—పశ్చిమ ఆఫ్రికా తీరంలో పోర్చుగీస్ పాలనలోగల సావోటామ్ దీవులకు స్వాతంత్ర్యం ఇచ్చే విషయమై పోర్చుగల్, విమోచన ఉద్యమం ప్రతినిధుల మధ్య ఒక ఒప్పందం కుదిరింది.

"దేవుడు చేసిన పెళ్ళి"లో శోభన్‌బాబు

శ్రీ వెంకటేశ్వర కళ్యాణం

"వెంకటేశ్వర మహాత్మ్యం" లోగడ తెలుగులో రెండుసార్లు చిత్రంగా వెలువడింది.

ఇప్పుడు "శ్రీ వెంకటేశ్వర కళ్యాణం" పేరుతో అదే కథ మరొకసారి వచ్చింది. అయితే, తెలుగులో లోగడ వెలువడిన చిత్రాల కథకు, దీనికి కొంచెం తేడావున్నది. లోగడ వచ్చిన చిత్రాలలో లక్ష్మీదేవికి, పద్మావతికి వైరం. ఆ సవతి లిద్దరు పోరు పడకుండా శ్రీనివాసుడు శిరసై నీయకొండ లెక్కిబాధ్యుంటాడు.

కాని, ఈ చిత్రంలో లక్ష్మీదేవి అనుపతి పైనే, ఆమె ఆమోదంతోనే పద్మావతి శ్రీనివాసునితో కాపురం చేస్తుంది.

పోతే, వెంకటేశ్వరుని మహత్తునుతెలిపే అనేక గాథలు ఈ చిత్రంలో రసవత్తరంగా చిత్రింపబడ్డాయి. వాటిలో వెంకటేశ్వరుని గడ్డంపై తెల్లటి మచ్చకు కారణం ఒకటి. కస్తూరివండువుగా, కమనీయమైన వర్ణాలలో చిత్రీకరింపబడిన ఈ చిత్రంలో విష్ణువుగా, శ్రీనివాసుడుగా శివకుమార్ బాలా అందంగా కనిపించాడు. ఆకర్షణీయంగా నటించాడు. లక్ష్మీగా శ్రీవిద్య. పద్మావతిగా లక్ష్మీ తమ పాత్రానుగుణ పాత్రలను సమర్థంగా పోషించారు. ఆకాశరాజుగా జెమినీగణేశన్ నటించాడు.

తెలుగు వారికి ఇంతవేల్పయిన వెంకటేశ్వరస్వామి లీలలను చూడదలచుకున్న వారికి ఈ చిత్రం ఆనందం కలిగిస్తుంది. ఆంధ్రలో విడుదల శ్రీ విజయ పారథి పిక్చర్స్.

"నిర్జయం" పేరు "మనస్సాక్షి"గా మార్పు

మనిషికి పీడపాపి. వ్యాయానికి దేవుడు సాపి. పాపానికి పుణ్యంసాపి. ఆత్మకు మనస్సాక్షి అని శాస్త్రాలు ఘోషిస్తున్నందున "నిర్జయం" అనే పేరుతో వాడుకలో వున్న సీతారామాంజనేయ మూవీస్‌వారు సమర్పించే చిత్రానికి "మనస్సాక్షి" అని పేరు మార్చబడింది.

ఇందులో కృష్ణ, జగ్గయ్య, కాంతారావు, గిరిబాబు, పావుకాడు జానకి, భారతి, అనిత, పుష్పకుమారి, నూతనవనటి అరుణ నటిస్తున్నారు. కథ-వాసిరెడ్డి సీతాదేవి, రచన-ఆదుర్తి నరసింహమూర్తి కెమెరా-పి. కె. గోపీకృష్ణ, స్క్రీన్‌ప్లే డైరెక్షన్-పి. సాంబశివరావు.

"దేవదాసు"లో కృష్ణ, జయంతి

కొల్లేటి మధ్య "కొల్లేటి కాపురం" షూటింగ్

ఎప్పటికప్పుడు కొత్తదనంకోసం వెతకడం అభ్యుదయ దర్శకుడు శ్రీ కె. బి. తిలక్ ప్రత్యేకత. ఇటీవల ఆయన దర్శకత్వంలో వెలువడిన "మూమికోవం" ఇందుకు ఒక నిదర్శనం. ఆంధ్ర దేశంలోని మారుమూల పల్లెలకు వెళ్ళి, అక్కడి ప్రజలచేతనే నటింపచేసి ఆయన ఆ చిత్రం తీశారు.

ఇప్పుడు "కొల్లేటి కాపురం" అన్న చిత్రాన్ని ఆయన కొల్లేటి మధ్యలో నిర్మిస్తున్నారు. అంటే పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు సమీపంలో కొల్లేటి మధ్య కొన్ని చిన్న లంకలు వున్నాయి. ఆ లంకలలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

"కొల్లేటి వ్యవసాయం", "కొల్లేటి కాపురం అన్న సామెతలు మన కున్నాయి. అంటే కొల్లేటి పరదవస్థ ఏ క్షణాన పొలం మునిగిపోతుందో, ఏ క్షణాన పుట్టి మునుగుతుందో అన్న పుట్టెడు భయంలో వుండవలసిందే. బాహ్య ప్రపంచానికి సంబంధం లేకుండా, రకరకాల దోపిడీ శక్తుల ఆక్రమణకు గురవుతూ అక్కడ జరిగే అమానుష కష్టజీవుల కడుదాన్యకరమైన గాథను రసవత్తరంగా వెండితెర కావ్యంగా మలచడానికి శ్రీ తిలక్ ఉద్యమించారు.

కొల్లేటిలో షూటింగ్ అంటే మాటలు కాదు. ఆకివీడులో కేంద్రం పెట్టుకుని, గజాల పడిగించే దరిలో, తెల్లవారు జామునే లేచి బయలుదేరి, దాదాపు ఎనిమిది మైళ్ళ దూరం లాంచీలో 15 నిమిషాలపాటు ప్రయాణించి, షూటింగ్ స్థలానికి చేరి, ఎటు చూసినా నీరే కనిపించే ఆ ఏటి మధ్య కాస్తంత కొండ వుంటే అక్కడ షూటింగ్ జరపాలి. మంచినీరు దగ్గరనుంచి భోజనంవరకు అక్కడికి లాంచీలో తీసుకు వెళ్ళాలి. ఏదైనా మరచిపోతే తిరిగి వెళ్ళి తెచ్చి, మొత్తం మూడుగంటల సమయం వ్యయంచేసుకుని ఆ పద్దును తెచ్చుకోవాలి. అందువల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న గుంటూరు జిల్లా యువకులు శ్రీ జి. శ్రీను వ్యాపారాలు, శ్రీ కె. కృష్ణారావు మూడు లాంచీలను కాంట్రాక్టుకు తీసుకున్నారు.

పెరుకపడిన ప్రాంతాల అభివృద్ధి గురించి నాయకులు చేసే ఉపన్యాసాలు విని, స్వస్థలమైన కొల్లేటి ప్రాంతానికి వెళ్ళి చూసిన ఒక పరుపుల దాక్టరు అక్కడి పరిస్థితి యథాతథంగా వుండడం చూసి అశాంతిగుంపాంది. ఆ ప్రాంతాభివృద్ధికి పథకం వేసి, అమలుజరపబోతే, పెనుకదలిన ప్రాంతాల అభివృద్ధిని గురించి మహోన్నత స్వప్నాలు చేసిన పెద్దమనుషులే ఎదురుతిరిగి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తారు

శ్రీ తిలక్, శ్రీ శివానంద్ రూపొందించిన ఈ కథ షూటింగుకు మొన్న నవంబర్ 20వ తేదీన కొల్లేటిలో ఒక చిన్న లంకలో ప్రారంభోత్సవం జరిగింది. మంచి మనసుగల గుమస్తాగా చెన్నుడుగా డాక్టర్ ప్రభాకర రెడ్డి, అమాయకురాలైన యువతిగా సుమతి ఈ షూటింగులో పాల్గొన్నారు. ఇంకా ఈ చిత్రంలో నటిస్తున్న త్యాగరాజు, మాదా వెంకటేశ్వరరావు కూడా హాజరైనారు.

అర్కోకలర్‌లో చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సుప్రసిద్ధుడైన కెమెరా విజర్ వి.ఎస్. ఆర్. స్వామి ఈ చిత్రానికి కెమెరాను నడిపిస్తున్నారు. సంగీతం పెండ్యాల. ఈ చిత్రంలో హీరో కృష్ణ, హీరోయిన్ ప్రభ. ఈ షెడ్యూల్‌లో డిసెంబర్ 20 ప్రాంతాలవరకు షూటింగ్ సాగుతుంది.

"జీవితాశయంలో" శ్రీలారాణి

కొత్తకాపురం

ప్రసన్నపిక్చర్స్ పతాకం కింద నిర్మాత శ్రీ జి. వెంకటరత్నం, దర్శకులు శ్రీ పి. సి. రెడ్డి దర్శకత్వంలో నిర్మిస్తున్న "కొత్త కాపురం" లో కృష్ణ గుమ్మడి, చంద్రమోహన్, అల్లురామలింగయ్య, వప్పనాలం, రాజనాల, భారతి, రమాప్రభ, సూర్యకాంతం, అనిత, హేమలత, బేబిశ్రీదేవి నటిస్తున్నారు. ఇంకా ఈ చిత్రంలో కృష్ణ కుమారి కూడా ఒక పాత్రను పోషించారు.

సంభాషణలు: కొల్లిపుంత శివరాం కృష్ణ, ఛాయాగ్రహణం: లక్ష్మణ్ గోవే, సంగీతం: కె. వి. మహాదేవన్.

నిర్మాత: జి. వెంకటరత్నం, పూర్ణ విడుదల.

"రామ రహీం"లో చంద్రమోహన్, రేలంగి, బాలకృష్ణ, హరికృష్ణ

రష్యాతో సామరస్యసాధనకు చైనా సూచన మోసపూరితం

—బ్రెజ్నెవ్ విమర్శ

మాస్కో, నవంబర్ 27— సోవియట్ యూనియన్‌తో సామరస్య సాధనకు అనుగుణంగా తన విధానాన్ని మార్చుకోవలసిందిగా పీకింగ్ ఇటీవల చేస్తున్న ప్రకటన మోసపూరితమని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ స్పష్టంచేశారు.

ఇటీవల సోవియట్ యూనియన్‌కు తెలియపరిచిన కొన్ని దేశాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించకుండా ఇలా అన్నారు:

"ఆ దేశాలు వదిలిస్తే సోవియట్ యూనియన్‌తో చైనా నాయకులు సాధారణ సంబంధాలను కోరుకున్నట్టుగానవస్తుంది. అయితే, వారితో వచ్చిన చిక్కులు వారి మాటలకు చేతలకు సంబంధం లేకపోవడమే

సోషలిస్టు మంగోలియా 15 వ వార్షికోత్సవం సందర్భంలో ఉలాన్‌బటార్‌లో బ్రెజ్నెవ్ ప్రసంగిస్తూ "వివాదగ్రస్తమైన ప్రాంతాలు" అని తాను చెబుతున్న ప్రాంతం నుంచి సోవియట్ సేనలను ఉపసంహరించుకోవాలని చైనా వాయకులు చెబుతున్నారని, పరిహారపు సమస్యపై చర్చలకు దానిని కడకుగా పెడుతున్నారని అన్నారు.

అంటే ఆ మాటను సరుకు ఆమోదయోగ్యం కానందువల్ల దాన్ని తాను తిరస్కరించినట్టు బ్రెజ్నెవ్ తెలియచేశారు.

ఎట్టి పరతులు లేకుండా సత్రాకమణ సంధికి, ఒకరిపై మరొకరు సాయుధదాడి అసు ఉపయోగించకుండా పుండడానికి సంబంధించి ఒప్పందం కుదుర్చుకొనడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వున్నదని బ్రెజ్నెవ్ స్పష్టంచేశారు.

అనియన్ సమస్యల గురించి బ్రెజ్నెవ్ ప్రధానంగా ప్రస్తావించారు. ఇండిజీనస్ గురించి ప్రస్తావిస్తూ, ఇండియా తమకు వున్నట్టుగా దూపే దోస్తులు తగిలించారు.

గొప్ప మిత్రదేశమని అన్నారు ఉపఖండంలో సాధారణ పరిస్థితి నెలకొల్పడానికి ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు బాగా కృషి చేశాయని ఆయన ప్రకటించారు.

కీలక ఆయుధాల పరిమితిపై తమకు, పోర్టుకు మధ్య జరిగిన అంగీకారం "చెప్పుకొదగిన ముందడుగు" అని ఆయన పేర్కొన్నారు

శాంతియుత పరిష్కారం కుదరకుండా భగ్నంచేయడానికి ఇజ్రాయెల్ ప్రయత్నిస్తున్నదని, ఇందుకు దానికి కొన్నిచోటాల మద్దతు కలదని బ్రెజ్నెవ్ విమర్శించారు. ఆయన అమెరికాను దృష్టిలో వుంచుకొని ఏ విధంగా చెప్పినట్టు భావిస్తున్నారు.

కేరళలో బూటకపు డాక్టర్ అరెస్టు

కోడికోడ్, నవంబరు 27— తాను డాక్టర్‌నని చెప్పి, ప్రజలను మోసగించిన లార్డ్ అంథోని తెలోసు పేరు అనే వ్యక్తిని ఇక్కడికి అరవై కిలోమీటర్ల దూరంలో ఆకివీడు సమీపంలో కొల్లేటి మధ్య కొన్ని చిన్న లంకలు వున్నాయి. ఆ లంకలలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ వ్యక్తి వయస్సు అరవై సంవత్సరాలు. అంగ్లో-ఇండియన్ వర్గానికి చెందినవాడు. మందారత్తూరు అనే గ్రామంలో అతడు డాక్టర్ వృత్తి చేస్తున్నాడట. అతని నుంచి పోలీసులు కొన్ని పేటీకి పుండలు స్వాధీనం చేసికొన్నారు. అతడు ప్రాక్టీస్ చేసే బోట్ వైద్యంలో ఎన్నో పెద్ద డిగ్రీలు వున్నట్టుగా దూపే బోర్డులు తగిలించాడట.

ఏలూరు మునిసిపాలిటీ, ఏలూరు

చిట్ టెండరు నోటీసు—రెండవ పిలుపు

Roc. E1 DB-6511/69. Dt 21-11-74

ఈ క్రింద పుదహరించిన పనికిగాను శ్రీ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు ఏలూరు మునిసిపాలిటీ వారిచేగాని వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 16-12-74 వ తేదీ నాయంత్రం గం॥ 4.00ల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పనిమొత్తం పేరు : ఏలూరు బస్టాండులో క్రింది మరియు మెయిన్ అంతస్తులు గల బావు రూములు కట్టుట

టెండరు డిపాజిట్ : రు. 7028/—
పర్‌మనెంట్ డిపాజిట్ : రు. 7028/—
టెండరు షెడ్యూలు ఖరీదు : రు. 10-00 (ఏ పరిస్థితిలోను తిరిగి ఇవ్వబడదు.)
టెండరు షెడ్యూలు కొరకు అప్లైచేయు ఆఖరి తేదీ } 10-12-74 టెండరు షెడ్యూలు ఏలూరులో అతర్వర్వలయిను.
టెండర్లు స్వీకరించు ఆఖరితేదీ : 16-12-74 నాయంత్రము గం 4.00 ల వరకు

ఇతర వివరములు కావలసినవారు ఆఫీసు పనిచేయు వేళలలో శ్రీ మునిసిపల్ ఇంజనీరు వారి కార్యాలయములో తెలుసుకొనవలెను.

సి. కృష్ణస్వామి.
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్స్ వర్క్స్ డిపార్టుమెంటు
ప్రాజెక్టు వింగ్
ఆఫీసు ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్, మీ. డబ్ల్యు. డి., యస్. యస్. కెనాల్స్ సర్కిల్, జగ్గయ్యపేట.
చిట్ టెండర్ నోటీసు నెం.5/14-75

సవరణ

25-11-74 తేదీ ఆంధ్రజ్యోతిలో ప్రకటించబడిన పై టెండరు ప్రకటనలో కంట్రాక్టర్ల నుంచి టెండర్లు తీసుకొనుతేదీ 12-12-74 అని ప్రకటించబడినది.

"టెండర్లు తీసుకొనుతేదీ 22-12-74 సా॥ గం॥ 4.00 లకు" అని గమనించాలి.

(సం) ఆర్. సత్యనారాయణమూర్తి
సూపరింటెండింగ్ ఇంజనీర్.

వర్గీకృత ప్రకటనలు

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా. మచిలీపట్టణం డివిజనల్ ఆఫీసు వారిచే శ్రీ జూపూడి గణపతిరావుగారి జీవితంపై జారీచేయబడిన నెం. 38550003 నగల పాలసీ పోయినది అని తెలియచ్చినది. ఈ ప్రకటన తేదీనుంచి ఒక నెల రోజులలోగా ఎలాంటి అభ్యంతరములు రాకున్నచో సరిగ దూసికెటు పాలసీ జారీ చేయబడును.

మచిలీపట్టణం (సం) యస్. టి. రాజు
28-11-74 సీనియర్ డివిజనల్ మేనేజరు

ప్రకటన

కొత్తగూడెం శ్రీరామాటాకీసు నిర్మించిన అవరణలో నా క్షయంలు శ్రీ కె. చంద్రశేఖరరావు 1/3 వాటాకు యజమానియున్ను 2/3 వాటాకు మార్టగేజి మరియు లెస్సీయు అయియున్నారు. పరదు నిలిమాహోదలోవున్న మెషినరీ, పర్నిచరు. సీలింగు ఫ్యాములు వగైరాలు నా క్షయంలు వ్యక్తములై యున్నవి. పరదు మార్టగేజి బాకీ తీరు పర్యంతం పరదు 2/3 వాటాదారుడ తన వాటాతో స్వాధీన హక్కుకు క్రమములో అనుభవించుటకు నా క్షయంలకు హక్కు కలదు. నా క్షయంలకు పేర్ పి. జయమణి వగైరాలు వ్రాయించి ఇచ్చిన లీజు పట్టు రిజిస్ట్రీ రద్దు కాబడలేదు. పి. జయమణి ది. 9-11-74 వ తేదీన శ్రీ వి. లక్ష్మీనారాయణ, అడ్వకేటుగారిద్వారా విశాఖపట్నంలో ఇప్పించిన ప్రకటనలోని అంశములు అబద్ధములియు అట్టి ప్రకటన చేయుటకు ఆమెకు ఎటువంటి హక్కులేదని ఇందు మూలముగా తెల్పుటమైనది.

ఇట్లు,
ఎం. అచ్యుతరామశాస్త్రి, ఎం.ఏ ఎల్ ఎల్ బి
ది. 23-11-74 అడ్వకేటు

దక్షిణ మధ్య రైల్వే
"గోదావరి ఎక్స్‌ప్రెస్" ప్రవేశపెట్టుట

జంటనగరాలు మరియు వాల్తేరుల మధ్య వేగముతో కూడిన ప్రైవేట్ సర్వీసు సౌకర్యమునకుగాను "గోదావరి ఎక్స్‌ప్రెస్" పేరుగల ఒక ఎక్స్‌ప్రెస్ రైలు 1-12-1974 హైదరాబాద్ నుంచి, మరియు 2-12-1974 నుంచి వాల్తేరు నుంచి నడుపబడుతుంది. ఈ రైళ్ళలో స్లీపర్ అకామడేషన్‌తో సహా మొదటి మరియు రెండవ తరగతి కలదు. ఈ గోదావరి ఎక్స్‌ప్రెస్ టైమింగులు వివరములు ఈ దిగువ నీయబడినవి

క్రిందికి వచ్చునది 8 ఎక్స్‌ప్రెస్				పైకి వచ్చునది 7 ఎక్స్‌ప్రెస్
18.10	D :	హైదరాబాద్	A :	09.10
18.35	A :	సికింద్రాబాద్	D :	08.45
18.45	D :		A :	08.35
21.00	A :	కాజీపేట	D :	06.00
21.10	D :		A :	05.50
01.05	A :	విజయవాడ	D :	02.00
01.25	D :		A :	01.40
03.43	A :	ఖమ్మపాలెం	D :	23.17
03.45	D :		A :	23.15
04.15	A :	రాజమండ్రి	D :	22.35
04.30	D :		A :	22.20
05.20	A :	సామర్లకోట	D :	21.35
05.35	D :		A :	21.20
08.40	A :	వాల్తేరు	D :	18.45

టైమింగులు జాబితాలో ఇవ్వబడిన స్టేషన్‌లకు అదనంగా గోదావరి ఎక్స్‌ప్రెస్ భువనగిరి, ఆలేరు, జనగాం, పరకాల, మహబూబాబాద్, దోర్నకల్, ఖమ్మం, మధిర, ఏలూరు, తాడేపల్లిగూడెం, అన్నవరం, తుని మరియు అనకాపల్లి స్టేషన్‌లలో ఆగుతుంది.

ఒక థర్డ్ క్లాసు పోస్టు మరియు సెకండు క్లాసు మరియు ఒక సెకండ్‌క్లాసు వుల్ట్రా-థర్డ్ స్లీపర్ అనే రెండు స్లీపర్‌కోచీలు నెం. 8 ఎక్స్‌ప్రెస్/ L.S. 8 ద్వారా పాసెంజరు హైదరాబాద్ నుంచి కాకినాడకు మరియు L.S. 8. పాసెంజరు/ నెం. 7 ఎక్స్‌ప్రెస్ ద్వారా కాకినాడ నుంచి హైదరాబాద్ వరకు నడుపబడును.

45/46. 53/54 మరియు 3/4 ఎక్స్‌ప్రెస్/మెయిల్స్‌ద్వారా నడపబడే స్లీపర్ కోచీలు మూవ్‌మెంట్ దినువ విధంగా మార్చబడినది.

(i) సికింద్రాబాద్-భద్రాచలం రోడ్ థర్డ్-కంపోజిట్ వస్టు-కం-సెకండ్ క్లాసు కోచీ-నెం-46 ఎక్స్‌ప్రెస్/339 పాసెంజరు మరియు 342 పాసెంజరు/45 ఎక్స్‌ప్రెస్ ద్వారా నడుపబడును.

(ii) ఒక వస్టు క్లాసు మరియు ఒక సెకండ్ క్లాసు టు-టైర్-స్లీపర్ హైదరాబాద్‌నుంచి కాకినాడకు-విజయవాడలో మార్పు జరిగే పద్ధతిలో నెం. 46 ఎక్స్‌ప్రెస్/43 ఎక్స్‌ప్రెస్ ద్వారా నడుపబడును.

iii) ప్రస్తుతం నెం. 54/4 మరియు 3/53 ద్వారా నడుచుచున్న థర్డ్-కంపోజిట్ వస్టు మరియు సెకండ్ క్లాస్ కోచీ నెం. 3/4 మెయిల్స్ ద్వారా విజయవాడవరకు మాత్రమే నడుపబడును.

SM 1. MS 2. SM 3 మరియు MS 4 అనబడే సికింద్రాబాద్-బోలారం మరియు శంకరేశ్వర్ వరకు రానూ పోనూ పోడిగింపబడినవి.

శాశ్వతంగా రద్దు చేయబడిన LS 1. LS 2. LS 3 పాసెంజర్లకు-కాకినాడ పాసెంజర్లు 1-12-74 నుంచి పునరుద్ధరింపబడును మరియు అదే తేదీనుంచి LS 7 పాసెంజరు రద్దు చేయబడుతుంది పాసెంజర్లకోసం నెం. 8 ఎక్స్‌ప్రెస్‌ను కలిపేందుకు LS8 పాసెంజరుయొక్క టైమింగులు కొద్దిగా మార్పు చేయబడినవి.

గోదావరి ఎక్స్‌ప్రెస్‌లు, శంకరేశ్వర్ వద్దల్స్, పాసెంజర్లకోట-కాకినాడ రైల్ స్లీపర్ పాసెంజర్లు లేదా వాడి-సికింద్రాబాద్, నర్సాపూర్-విజయవాడ మరియు విజయవాడ-వాల్తేరు సెక్షనులపై కొద్దిగా మార్పు చేయబడిన లోకల్ పాసెంజర్ రైళ్ళ యొక్క వివరములతోకూడిన టైమింగులు ఆయా స్టేషనుమాస్టర్లనుండి పొందవచ్చును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్,
సికింద్రాబాద్.

pub 284/74-75

ఆంధ్రప్రదేశ్ — ప్రజాపనుల శాఖ — నీటి పారుదల విభాగము

సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము — నెల్లూరు సర్కిల్ — నెల్లూరు

చిట్ టెండరు నోటీసు నెం. 9/74-75

కంట్రాక్టు పద్ధతి — లంప్సము

నీడుపేసిన టెండర్లు I. II మరియు III తరగతులలో జి. ఓ. నెంబరు 1077 సి. డబ్ల్యు. డి. తేదీ 10-7-1967 ప్రకారం రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్ల నుండి మరియు ప్రసిద్ధిగాంచిన కాంట్రాక్టు సంస్థలనుండియు. ఈ దిగువ తమవారిచే పనులకు నెల్లూరు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు (నీటి పారుదల శాఖ) నెల్లూరు వారిచే క్రింద నమోదు జరిగిన తేదీలలో సాయంకాలము 4-00 గంటల వరకు తీసుకొనబడును. అదేరోజున సాయంకాలము గం. 4-30 నిమిషములకు తెరువబడును

వ. నెం.	పనిపేరు	టెండరు డాక్యుమెంటు ఖరీదు	టెండరు తీసుకొను తేదీ	టెండరు డాక్యుమెంట్లు లభ్యమగు తేదీ	ధరపత్రములు తీసుకొనుటకు ఆఖరుతేదీ	టెండరు ధరావతు రుసుం	పనిని పూర్తి చేయవలసిన కాలము
1.	2.	3.	4.	5.	6.	7	8.
1.	నెల్లూరుజిల్లా ఉదయగిరితాలూకా. వేరేళ్ళ వాగుకు అడ్డముగా పామూరువల్లెగ్రామం వద్ద కొత్తచెరువునిర్మించుట(కొరవపని)	రు. 52-00	27-12-74	20-12-74	24-12-74	రు. 2,400/-	ఆరు నెలలు మాత్రము
2.	నెల్లూరుజిల్లా. ఉదయగిరితాలూకా. చిన్నసాంబల్లె గ్రామంవద్ద వేళ్ళ వాగుకు అడ్డముగా కొత్త చెరువు నిర్మించుట (కొరవపని)	52-00	27-12-74	20-12-74	24-12-74	2,400/-	ఆరు నెలలు మాత్రము
3.	నెల్లూరుజిల్లా, ఉదయగిరితాలూకా గంగవరము గ్రామములోని గండివాగుకు అడ్డముగా కొత్తచెరువు నిర్మించుట (కొరవపని)	52-00	27-12-74	20-12-74	24-12-74	2,400/-	ఆరు నెలలు మాత్రము
4.	నెల్లూరు జిల్లా, ఉదయగిరి తాలూకా, పాపంపల్లె గ్రామమునద వేళ్ళవాగుకు అడ్డముగా కొత్త చెరువును నిర్మించుటకు (కొరవపని)	52-00	27-12-74	20-12-74	24-12-74	2,700/-	ఆరు నెలలు మాత్రము
5.	నెల్లూరు జిల్లా, ఉదయగిరి తాలూకా రామదేవులపాడు గ్రామమునద్ద లోతు వాగునకు అడ్డముగా కొత్త చెరువును నిర్మించుట (కొరవపని)	52-00	31-12-74	23-12-74	28-12-74	1,500/-	ఆరు నెలలు
6.	నెల్లూరు జిల్లా, ఉదయగిరి తాలూకా వాగరాజుపాడు గ్రామ చెరువును అభివృద్ధి పరచుట (కొరవపని)	52-00	31-12-74	23-12-74	28-12-74	2,700/-	ఆరు నెలలు
7.	నెల్లూరు జిల్లా, ఆత్మకూరు తాలూకా వెల్లపాడు గ్రామమునద్ద వాగునకు అడ్డముగా కొత్త చెరువును నిర్మించుట (కొరవపని)	52-00	31-12-74	23-12-74	28-12-74	1,800/-	మూడు నెలలు
8.	నెల్లూరు జిల్లా, రాపూరు తాలూకా, పేపూరు గ్రామములోని రెండు చెరువులు కలుపుట కొత్త చెరువు నిర్మించుట (కొరవపని)	52-00	31-12-74	23-12-74	28-12-74	2,700/-	ఆరు నెలలు
9.	కడపజిల్లా. బద్వేలు తాలూకా, బద

కాలేజీల, హైస్కూళ్ల విద్యార్థులకు హాస్టల్ వసతి

మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, నవంబర్ 27— ఎంత ఖర్చయినా సరే కాలేజీ, హైస్కూల్ విద్యార్థులకు హాస్టల్ వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇటీవల ఇక్కడి అన్నారు. కాలేజీ విద్యార్థులే నిర్వహించే హాస్టల్‌కు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఏడాది 20 వేల మంది విద్యార్థులకు హాస్టల్ వసతి లభిస్తుందని మంత్రి చెప్పారు. దాదాపు హాస్టళ్ళ సంఖ్యను నాలుగువుంది 225కు పెంచామని. హైస్కూలు విద్యార్థులకిచ్చే బోర్డింగ్ చార్జీలు 40 నుంచి 80 రూపాయలకు కాలేజి విద్యార్థులకు 125 రూపాయలు పెంచామని ఆయన వివరించారు. జూనియర్ కాలేజీలలో 30 మంది విద్యార్థులు కోరితే ప్రతి తాలూకా ప్రధాన కేంద్రంలోను హాస్టల్ నెలకొల్పుతామని ఆయన చెప్పారు.

అంతకుముందు మంత్రి బోధన్‌లో మాట్లాడుతూ జిల్లాలో 126 ఏరేళ్ళలో వారి జనులు బహిన వర్గాలకు ఇళ్ళస్థలాల పంపిణీ నిమిత్తం 8 లక్షల 61 వేల ఖర్చు చేసినట్టు చెప్పారు. ఈ ఏడాది ఇళ్ళస్థలాల పంపిణీకి ఏడున్నర లక్షలు ఖర్చుచేసినట్టు వెల్లడించారు. దీనికోసం అవసరమైతే మరి రెండు లక్షలు కేటాయించనున్నారు.

నవీపేట గ్రామంలో హరిజన బాలుర హాస్టల్‌కు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం చేశారు. పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, శ్రీ ఆర్. వీరూరావు, తాలూకాలో మంత్రిని సంక్షేమ హాస్టళ్ళు నెలకొల్పవలసిన్నట్టు కోరారు.

ఇతర కులాల వారికి కూడా హాస్టళ్ళు నెలకొల్పాలని డాక్టరు వి. చంద్రధరరావు కోరారు శ్రీ ఖోండారావు వందన సమర్పణ చేశారు

బోధన్‌లో కాలేజి విద్యార్థుల హాస్టల్‌కు కూడా మంత్రి ప్రారంభోత్సవం చేశారు

బోధన్ సభలో మంత్రి బహిన వర్గాలకు ఇళ్ళస్థలాల పట్టాలు పంపిణీ చేశారు

గ్రంథాలయ వారోత్సవాలు

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సికింద్రాబాద్‌లో జరిగాయి.

ముగింపుకోసం మంత్రి శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి ప్రసంగించారు ఉత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన జరిగింది. వక్తృత్వం, సంగీత పోటీలు కూడా జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ లైబ్రరీస్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ కె. నారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ వి. ఎల్. గంగారాం స్వాగతం పలికారు. మంత్రులు శ్రీ టి. అంజయ్య, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి కూడా సభలో పాల్గొన్నారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కూడా ప్రసంగించారు.

హోటళ్ళలో కార్మికులకు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ కె. ఎన్. రావు వందన సమర్పణ చేశారు.

తీగెమేకుల పరిశ్రమ

స్వయం ఉపాధికల్పన పథకంక్రింద తీగెమేకుల పరిశ్రమకు ఇటీవల జిల్లా కలెక్టరు శ్రీ వి. కె. వెంటయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈ పథకానికి 30 వేల వ్యయం అవుతుంది. కాసన సభ్యుడు డాక్టరు వి. చంద్రధరరావు అధ్యక్షత వహించారు.

చేతివస్తువుల ప్రదర్శన

వరంగల్ వారోత్సవాల సందర్భంగా చేతివృత్తిపనుల శాఖ జిల్లాలో వివిధచోట చేతివృత్తివారికి పోటీలు నిర్వహించింది. డి. వి. ఆర్. ఓ. కార్యాలయంలో ప్రదర్శన కూడా ఏర్పాటు చేసింది. పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ కె. ఎన్. రావు వందన సమర్పణ చేశారు.

తీగెమేకుల పరిశ్రమ

స్వయం ఉపాధికల్పన పథకంక్రింద తీగెమేకుల పరిశ్రమకు ఇటీవల జిల్లా కలెక్టరు శ్రీ వి. కె. వెంటయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈ పథకానికి 30 వేల వ్యయం అవుతుంది. కాసన సభ్యుడు డాక్టరు వి. చంద్రధరరావు అధ్యక్షత వహించారు.

చేతివస్తువుల ప్రదర్శన

వరంగల్ వారోత్సవాల సందర్భంగా చేతివృత్తిపనుల శాఖ జిల్లాలో వివిధచోట చేతివృత్తివారికి పోటీలు నిర్వహించింది. డి. వి. ఆర్. ఓ. కార్యాలయంలో ప్రదర్శన కూడా ఏర్పాటు చేసింది. పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ కె. ఎన్. రావు వందన సమర్పణ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వానికి వనరుల కొరత

కర్నూలు సభలో మంత్రి శ్రీ రంగారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, నవంబర్ 27— రాష్ట్ర ప్రభుత్వం బడ్జెటు అవసరాలకు సరిపడ వనరులేక అందువల్ల కడచిన పంచవర్ష ప్రణాళికలలో సంపన్నులైన వారిపై పన్నులు పరిధికి తప్పుతలేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పిరాల రంగారెడ్డి మన్న ఇక్కడి బహిరంగసభలో అన్నారు

నాగార్జునసాగర్, పోచంపాడు, శ్రీశైలం, నీలేరు తదితర ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కనీసం వెయ్యికోట్ల రూపాయలైనా అవసరమని ఆయన పేర్కొన్నారు.

20 సంవత్సరాల క్రితం ప్రారంభించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తికావడానికి ఇంకా 150 కోట్లు అవసరమని. ఈ నిర్మాణం పూర్తిఅయితే 11 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని వివరించారు.

కర్నూలులో స్టేడియం, ఓపెన్ ఎయిర్ థియేటర్ కళ్యాణ మండపాలను నిర్మించడానికి వితరణశీలురు ముందుకు రావాలని, ప్రభుత్వంకూడా తన వంతు విరాళం ఇవ్వడానికి ముందుకు వస్తుందని శ్రీ రంగారెడ్డి అన్నారు

కొండవీడు రాయలసీమ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ నరసప్ప ప్రసంగించారు.

పట్టణంలో వున్న బస్సు స్టాండును పట్టణంనుంచి పాలిమేరలకు తరలించవలసినదిగా రోడ్డు రవాణా సంస్థ ఎందుకు నిర్బంధించిందో అర్థం కావడంలేదని అన్నారు.

శ్రీ మాదన్న సభకు అధ్యక్షత వహించారు.

విద్యార్థులలో క్రమశిక్షణ అవశ్యకత

కడప ప్రభుత్వ కాలేజి ప్రిన్సిపాల్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, నవంబర్ 27— విద్యార్థులు క్రమశిక్షణను, మంచి అలవాట్లను నేర్చుకోవాలని సత్ప్రవర్తనతో దేశానికి సేవ చేయడానికి సిద్ధంగా వుండాలని స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. రోశయ్య ఉద్బోధించారు.

ఎన్. సి. సి. వార్షికోత్సవాల సందర్భంలో ప్రసంగిస్తూ దేశం సెక్యులర్ రంగాలలో చిక్కులను ఎదుర్కొంటున్నదని. క్రమశిక్షణ లోపించడంవల్ల అయన ఉన్నారు.

క్రమశిక్షణ పెంపొందించడంలో ఎన్. సి. సి. ప్రముఖ పాత్ర నిర్వహించవలసి వున్నదని ఆయన ఉద్బోధించారు.

ఈ సభలో లెఫ్టినెంట్ కర్నల్ శ్రీ సి. జి. మూర్తి, కెప్టెన్ ఎం. ఎం. కిద్వాయి ప్రభృతులు ప్రసంగించారు.

సెకండ్ లెఫ్టినెంట్ రామకృష్ణారెడ్డి పరేడుకు నాయకత్వం వహించారు. సెకండ్ లెఫ్టినెంట్ యు. లక్ష్మీనారాయణ స్వాగతం చెప్పారు.

సంగీత దర్శకుడు శ్రీ కమల్‌రాజ్ మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, నవంబరు 27—ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ కమల్‌రాజ్ ఇటీవల ప్రొద్దుటూరులో మరణించారు. ఆయన పెక్కు సినిమాలకు సంగీత దర్శకునిగా పనిచేశారు 19.2 లో జరిగిన మొదటి రాయలసీమ సంగీత సమ్మేళనానికి ఆయనే కారకులు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

శ్రీ కమల్‌రాజ్ మృతిపట్ల జిల్లాలో పెక్కుమంది సాంస్కృతిక సంస్థలు తమ సంతాపాన్ని తెలియజేశాయి

హంగరీ ప్రధాని శ్రీ జెనోపాల్ హైదరాబాద్‌లో హిందూస్తాన్ టెక్నిషియన్స్ లిమిటెడ్‌ను తిలకించినప్పటి ఫొటో రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బసిరెడ్డిని కూడా ఫొటోలో చూడవచ్చు

19 లక్షల రూపాయలతో కాశింకోట సమితి బడ్జెట్

ప్రాథమిక విద్యకు పదిన్నర లక్షల కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, నవంబర్ 27— కాశింకోట పంచాయతీ సమితి ఇటీవల సమితి కార్యాలయంలో సమావేశమైంది. సమితి ప్రెసిడెంటు శ్రీ జె. వి. సుబ్బారాజు అధ్యక్షత వహించారు.

1975-76లో చేయవలసిన వ్యయంలో సగానికిపైగా మొత్తాన్ని సమావేశం ప్రాథమిక విద్యకు కేటాయించింది. 1975-76 సంవత్సరానికి 19,31,700 రూపాయల బడ్జెటును సమావేశం ఆమోదించింది.

1974-75 సవరింపు అంచనాలలో ప్రాథమిక విద్యకు 10,57,200, ప్రజారోగ్య కార్యక్రమాలకు 1,16,900, సాంఘిక సంక్షేమానికి 41,800 కమ్యూనిటీ సేవలకు 48 వేలు, మైనర్ ఇరిగేషన్‌కు 24 వేలు, వ్యవసాయానికి ఏడు సంవర్ధక కార్యక్రమాలకు 16 వేలు, మహిళా సంక్షేమానికి మూడు వేలు సమావేశం కేటాయించింది.

బి. డి. ఓ. శ్రీ పి. వి. ఆర్. శర్మ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

అయిదవ ప్రణాళికలో నిర్మించతలపెట్టిన రెండవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చీపురుపల్లి గ్రామంలో నెలకొల్పాలని సమావేశం నిర్ణయించింది. అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పడానికి చీపురుపల్లి, నాయుడుపాలెం పంచాయతీ సమితులు రెండు ఎకరాల స్థలాన్ని ఉచితంగాను, పది వేల రూపాయల నగదు ఇవ్వడానికి సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

రాజుపాలెం ఆర్చిరోడ్‌కు మరమ్మతుల నిమిత్తం సమితి 14,500 రూపాయలు మంజూరుచేసింది. అదిక రాలవడి నిధి వంగడాల కొనుగోలు నిమిత్తం 25 వేలు మంజూరుచేయవలసిందిగా జిల్లా పరిషత్తును కోరాలని కూడా సమావేశం నిర్ణయించింది.

ప్రస్తుతం కొనసాగుతున్న ఎరువుల ఎంపిక విధానాన్ని సమావేశంలో సభ్యులు సమర్థించారు. ఎరువులు పొందడంలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులు సర్పంచులు ఖండించారు.

మిర్చి వంటి పెట్ట పంటలలో మిశ్రమ ఎరువుల సరఫరాను ఇతరత్రా వరాదన్న అభిప్రాయాన్ని మెజారిటీ సభ్యులు వ్యక్తం చేశారు. మిర్చి పొగాకువంటి పెట్ట పంటల కొనుగోలు వ్యవసాయ శాఖ 40 మెట్రిక్ టన్నుల కార్బనియం అమ్మోనియం నైట్రేట్ కేటాయించింది. వాటి సరఫరాను బ్లాక్ స్థాయిలో ఎరువుల ఎంపికచేసే కమిటీలు మిశ్రమ ఎరువులతో జతపరుస్తున్నాయి.

అనకాపల్లి తాలూకాలో వంటలు దెబ్బతిన్నందువల్ల ఆ తాలూకాను లెవీనుంచి మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ పి. వి. పతిరావు ప్రవేశపెట్టిన అనర్హత తీర్మానాన్ని సమితి ఏకగ్రీవంగా ఆమోదించింది.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీని స్వాధీనం జరగకుండా తక్షణం చేపట్టాలని, చెరకు ధర పెట్రోల్ టన్ను 150 రూపాయలకు పెంచాలని కూడా కోరుతూ తీర్మానించింది.

కాసనసభ్యుడు శ్రీ పి. వి. రమణ కూడా ప్రసంగించారు.

అభినవ నాటక కళా పరిషత్తు

బూర్గంపాడులో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, నవంబరు 27— ఖమ్మం జిల్లా బూర్గంపాడు పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ జక్కం సీతారామయ్య అధ్యక్షతన ఇటీవల కళాభిమానులు, కళాకారులు, కళాపోషకులు తదితర ప్రముఖుల సమావేశమై "అభినవ నాటక కళాపరిషత్తు"ను ఏర్పరచారు.

శ్రీ జక్కం గోవయ్య దీనికి ప్రధాన పోషకులు. కాసనసమితి సభ్యులు శ్రీ తోట కూర వెంకటనర్సయ్య గౌరవ అధ్యక్షులు, శ్రీయుతులు జక్కం సీతారామయ్య, దుద్దుకూరి నూర్యనారాయణ, చంద్ర కిష్టయ్య గౌరవ ఉపాధ్యక్షులు.

శ్రీ వి. బి. టి. ఎస్. రామారావు అధ్యక్షులు. శ్రీ పెద్దాల దినమూర్తి ఉపాధ్యక్షులు, శ్రీ రేణుకుంట్ల ఎల్లయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ, శ్రీ కె. ఎల్. జి. శేషూర్తి, శ్రీ బ్రహ్మానందం — సహాయ కార్యదర్శులు. శ్రీ కాకర్ల రాములు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరి 25 మంది సభ్యులతో పోషకవర్గం ఏర్పడినది.

ఈ కళావరిషత్ ఆధ్వర్యాన వచ్చే జనవరి 22, 23, 24, 25 వ తేదీలలో అమ్మంగల్లా స్థాయిలో బూర్గంపాడులో నాటిక పోటీలను పెద్దఎత్తున నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

యోగాసన శిక్షణ శిబిరం

కొత్తగూడెం, నవంబరు 27— స్థానిక ఆర్యవైశ్య సత్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన యోగాసన శిక్షణ శిబిరాన్ని ఆర్. డి. ఓ. శ్రీ ఎస్. ఏ. రాజా ఇటీవల ప్రారంభోత్సవంచేశారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. నీలాంబరం స్వాగతం పలికారు సింగరేణి కాంటీన్ సీనియర్ పర్సనల్ ఆఫీసరు శ్రీ ఎం. శ్యామమోహన్ అధ్యక్షత వహించారు.

సింగరేణి కాలరీస్ పౌర సంబంధాల అధికారి శ్రీ కె. సుదర్శన్, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసరు శ్రీ డి. శివరామకృష్ణారావు జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ వేముల లక్ష్మీనారాయణ డాక్టరు ఎ. హనుమంతరావు తదితరులు ప్రసంగించారు.

ఖమ్మంలోని మారుతీ యోగప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపక నిర్వాహకులు డాక్టరు రాతర్ల నరసింహారావు కొన్ని ఆసనాలను ప్రదర్శించారు.

సన్మానం

కొత్తగూడెం, నవంబరు 27— భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన విజయవాడకు చెందిన శ్రీ బండి గోపినాథచలం సన్మాన సభను ఇటీవల స్థానిక శ్రీ పాండురంగ భజన మందిరం ధర్మకర్తల సంఘం అధ్యక్షులు శ్రీ గండికోట రామచంద్రరావు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేశారు. సింగరేణి కాలరీస్ సీనియర్ సీనియర్ పర్సనల్ ఆఫీసరు శ్రీ ఎం. శ్యామమోహన్ సన్మాన సభకు అధ్యక్షతవహించారు. పెక్కుమంది ప్రముఖులు ప్రసంగించారు

రాజంపేటలో క్రీడోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజంపేట, నవంబరు 27— కడప జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతీయ విభాగ క్రీడలు ఇటీవల నాలుగు రోజుల పాటు ఇక్కడ జరిగాయి.

ఈ క్రీడల ఉత్సవానికి శ్రీ వి. లక్ష్మణ్ ప్రారంభోత్సవం చేశారు. అంతకు పూర్వం సమావేశానికి శ్రీ కె. పెంచలయ్య (జిల్లా విద్యాశాఖాధికారి) అధ్యక్షత వహించారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ జి. ఎస్. మహమూద్ వందనసమర్పణ చేశారు.

శ్రీ పి. వెంకట శేషయ్య అధ్యక్షత్వాన క్రీడలు విజయవంతంగా జరిగినందుకు పలువురు ప్రశంసించారు

శ్రీ డి. వి. సుబ్బయ్య వందనసమర్పణ చేశారు.

సిబ్బంది సహకార సంస్థలో కొన్ని వేల దుర్వినియోగం

శ్రీకాళహస్తిలో ముగ్గురిమీద చార్జిషీట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, నవంబర్ 27— చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి ఎంప్లాయిస్ కన్జ్యూమర్స్ కోఆపరేటివ్ స్టోర్స్ సెక్రటరీ కె. దొంస్వామిరెడ్డి, సేల్స్‌మన్ ఎస్. పి. మురళి, ప్రెసిడెంటు టి. సుబ్బయ్యశెట్టి, 1965-66 లో స్టోర్సు నిధుల మొత్తం రు. 3,890 ల వరకు దుర్వినియోగం చేశారనే ఆరోపణతో స్థానిక జుడీషియల్ మజిస్ట్రాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ఐ. పి. సి. 403, 409, 477 సెక్షన్ల కింద నాలుగు అభియోగాలను దాఖలు చేశారు

ఆర్బన్ పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ దర్యాప్తుచేసి. చార్జిషీట్లను దాఖలు చేశారు. వీరిమీద మరిది నేరాలు కింద చార్జిషీట్లను దాఖలు చేశారు.

ఒకటవ చార్జిషీటులో సెక్రటరీ దొరస్వామి రెడ్డి రు 284-80, రెండవ చార్జిషీటులో సెక్రటరీ గొరస్వామిరెడ్డి సేల్స్‌మన్ రు 302-లు, మూడవ, నాలుగవ చార్జిషీట్లలో ముగ్గురు ముద్దాయిలు కలిసి రు. 648-60లు, రు 2660-లు వరునగా దుర్వినియోగంచేసినట్టు అభియోగం.

రెండవ ముద్దాయి ఎ. వి. రమణయ్య పరారీలో వున్నాడు.

మొదటి ముద్దాయి సస్పెండులో వున్నాడు. విచారణ జరుగుతున్నది.

ముస్లింల సంస్థ

శ్రీకాళహస్తి, నవంబరు 27— జమీయాత్ ఉల్ ఉలేమా హింద్ అనే ఈ సంస్థ తమ కార్యవర్గంగా ఇటీవల ఎన్నుకున్నారు.

జనాబ్ సయ్యద్ అబ్దుల్ రవూఫ్ బాషా సాహెబ్ ప్రెసిడెంటు. శ్రీయుతులు ఎస్. హయ్యత్‌ఖాన్ సాహెబ్, ఎస్. ఇస్మాయిల్ సాహెబ్ వైస్ ప్రెసిడెంట్లు. ఎస్. సర్వరుద్దీన్ సాహెబ్ సెక్రటరీ. యం. నజీర్ అహమ్మద్ జాయింట్ సెక్రటరీ. ఎస్. లాల్ బాషా సాహెబ్ కోశాధికారి.

కవి సమ్మేళనం

శ్రీకాళహస్తి, నవంబరు 27— పాన గల్లులో ప్రభుత్వం నెలకొల్పిన పాఠశాలలో తెలుగు భాషాధ్యాయులు శ్రీ పి. జమదగ్ని శర్మ అధ్యక్షతన కవి సమ్మేళనం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యాన జరిగినది. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎం. పద్మావతి స్వాగతం పలికారు

సర్వశ్రీ ఎం. మునికృష్ణారెడ్డి, కె. కుప్పుస్వామి, బి. రంగారావు, ఎ. వెంకటరమణి, టి. కె. టి. మునినాథయ్య, పి. నిత్యానందం, శ్రీమతి ఎం. పద్మావతి, ఎస్. సుబ్బయ్య తమ సీసపద్యాలను పఠించారు. శ్రీ సుబ్బయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

బోగస్టాఫీసు

శ్రీకాళహస్తి, నవంబరు 27— ఏర్పేడులో శ్రీ వ్యాస్తాశ్రమం మేనేజరు శ్రీ టి. జి. గోవిందస్వామి అక్కడి గ్రామం పోస్టాఫీసును ఎత్సాగ్రి డిపార్టుమెంటల్ సబ్‌పోస్టాఫీసుగా ఏర్పాటుకు ఇటీవల ప్రారంభోత్సవంచేశారు ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. చంద్రయ్య మాట్లాడారు.

సహకార సప్తాహం

శ్రీ కాళహస్తి, నవంబరు 27— అఖిల భారత సహకార సప్తాహం తాలూకాలో గ్రామస్థాయిలో మరాటిపురం, కొదాకు, పల్లం, వేలవేడు గ్రామాలలో జరిగింది.

శ్రీ కాళహస్తి పట్టణంలో కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, టి. పి. కోఆపరేటివ్ సొసైటీ, టూరిజం తనఖాబ్యాంకు భవనాలమీద సహకార పతాకాన్ని ఎగురవేశారు.

సత్యవేడు

శ్రీకాళహస్తి, నవంబరు 27—ఇటీవల చిత్తూరు జిల్లా సత్యవేడు సమితిలో జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎస్. రాజాసి, జిల్లా అటవీ కాపులు, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు, డిస్ట్రిక్టు వెటర్నరీ ఆఫీసరు, జిల్లా పరిషత్తు సెక్రటరీ, కాసనసభ్యులు శ్రీ పి. దాస్, పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కోఆపరేటివ్స్ శాఖ ఏ. ఎ. వారి అనుచరులతో జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేశారు. సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. కృష్ణయ్య రెడ్డి వీరికి స్వాగతం పలికారు.

కరువుపనికి అనుకట్ట బద్దీలవల్ల మరి కొన్ని గ్రామాలకు నీటిని సరఫరాచేయవలసినదిగా జిల్లా కలెక్టరును శ్రీ ఎస్. భాస్కర్ రెడ్డి కోరారు.

వరదయ్యపాలెంవద్ద శ్రీ వి. వి. సుబ్బరత్నం, శ్రీ రామలింగారెడ్డి తదితరులు మెమొరాండాన్ని సమర్పించారు.

కాంటాకం, బాతి, పందిలిపాలెం ప్రాంతంలో గొర్రెల పెంపకం కేంద్రానికి అనుకూల వసతులను పరిశీలించారు

వీరు చిన్న పాండూరునుంచి జయంతి గ్రామం, వీరకుప్పం వెళ్ళి చూశారు.

సమితి ప్రత్యేక సమావేశం సమితి ప్రెసిడెంటు శ్రీ ఎస్. ఆర్. కన్నయ్యరెడ్డి అధ్యక్షతన జరిగింది. సభ్యులు శ్రీ భాస్కర్ రెడ్డి, శ్రీ గుడురత్నం ఇతర సర్పంచులు తమ గ్రామ అవసరాలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన శ్రీ పి. రామచంద్రా రెడ్డి

సముద్ర స్నానాలకై వాడరేవు, కొత్తపట్నం రేవులకు స్పెషల్ బస్సులు

కార్తీక పౌర్ణమి సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, నవంబరు27—కార్తీకపౌర్ణమి సందర్భంగా వాడరేవు, కొత్తపట్నం రేవులకు సముద్రస్నానాల నిమిత్తం వెళ్ళే వారికోసం ఈనెల 28వ తేదీ సాయంత్రం నుంచి 29 వ తేదీ సాయంత్రం వరకు ఈ రెండు ప్రాంతాలకు స్పెషల్ బస్సులు నడుపుతున్నట్టు ఆర్. టి. సి. ఒంగోలు డివిజనల్ మేనేజరు శ్రీ పి. మల్లన్న తెలిపారు.

చీరాల, కర్నూలు, చిలకలూరిపేట ప్రాంతాల నుంచి వాడరేవుకు ఒంగోలునుంచి కొత్తపట్నానికి స్పెషల్ బస్సులు నడపడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఒంగోలునుంచి మార్కాపూరు, మొగిలివర్లగూడూరులకు మూడు కొత్త సర్వీసులను ప్రవేశపెడుతున్నట్టు శ్రీ మల్లన్న చెప్పారు ఇప్పుడు కనిగిరినుంచి విజయవాడవరకు ఒక సరాసరిబస్సు నడుస్తున్నదని. ఇప్పుడు నడుస్తున్న కావలి — హైదరాబాదు బస్సు కంభం మీదుగా వెడుతుందని ఆయన తెలియజేశారు.

బళ్ళారి సమీపాన యూరియా లారీ పట్టివేత

బళ్ళారి, నవంబరు 27— మొన్న దాదాపు 19 వేల రూపాయల విలువగల 130 బస్తాల యూరియాను ఆంధ్ర ప్రాంతానికి తీసికొని వెడుతున్న ఒక లారీని హగరి సమీపాన పోలీసులు పట్టుకున్నారు

ఎరువుల రవాణా కంట్రోల్ ఉత్తరువు కింద కేసును నమోదుచేసి. దర్యాప్తుచేస్తున్నారు.

ది అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, తెనాలి

టెండరు నోటీసు

దుగ్గిరాల అగ్రికల్చరల్ మార్కెటు యార్డులో ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు వేరు వేరు సీలువేసిన టెండర్లు పి. డబ్ల్యు. డి. (ఆర్. అండ్ బి.) పబ్లిక్ హెల్త్ మరియు జిల్లా పరిషత్ కార్యాలయములలో రిజిష్టరు కాబడిన కాంట్రాక్టర్ల నుండి తి. 19-12-74 సాయంత్రము 2 గం॥ వరకు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ కార్యదర్శి గారిచే మార్కెటు కమిటీ కార్యాలయము, తెనాలిలో సీలువేసిన టెండర్లు స్వీకరింపబడి అదేరోజు సాయంత్రము 3 గం॥లకు పదరు టెండర్లు అప్పుడు హాజరయివున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

వ. నెం.	వివరములు	అంచనా వేయబడిన విలువ	పనిపూర్తి చేయు కాలము	దరావత్తు సొమ్ము	కాంట్రాక్టు పద్ధతి	టెండరు షెడ్యూలు ఖరీదు
		రు.		రు.		
1.	దుగ్గిరాల మార్కెట్టుయార్డులో A.B. రోడ్ల నిర్మాణము	33,000/-	2 నెలలు	825/-	యల్. యస్.	రు. 30/-
2.	దుగ్గిరాల మార్కెట్టుయార్డులో 'C.D.E.' రోడ్ల నిర్మాణము	31,500/-	2 నెలలు	788/-	యల్. యస్.	
3.	దుగ్గిరాల యార్డులో కాంపౌండు వాలుకు తూర్పు, ఉత్తర దిశలందు రివిట్ మెంట్ కట్టుటకు	28,500/-	3 నెలలు	713/-	యల్. యస్.	15/-

టెండరు షెడ్యూలు మరియు దరఖాస్తులు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఆఫీసు. తెనాలిలో అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ కార్యాలయమునందు తి: 11-12-74 నుండి 17-12-74 వరకు ఉదయము 11 గం॥ నుండి సాయంత్రము 4 గంటల వరకు ఖరీదు చెల్లించి పొందవచ్చును. టెండరు షెడ్యూలు కొన్న సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

తెనాలి.
26-11-74.

సం॥ యల్. వెంకటేశ్వర్లు
కార్యదర్శి
అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ తెనాలి.

ది అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, తెనాలి

టెండరు నోటీసు

తెనాలి మరియు దుగ్గిరాల అగ్రికల్చరల్ మార్కెటు యార్డులలో ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు వేరు వేరు సీలువేసిన టెండర్లు పి.డబ్ల్యు.డి. (ఆర్ అండ్ బి) పబ్లిక్ హెల్త్ మరియు జిల్లా పరిషత్ కార్యాలయాలలో రిజిష్టరు కాబడిన కాంట్రాక్టర్ల నుండి తి. 19-12-74 సాయంత్రము 2 గం॥ వరకు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ కార్యదర్శి గారిచే మార్కెటు కమిటీ కార్యాలయము తెనాలిలో సీలువేసిన టెండర్లు స్వీకరింపబడి అదేరోజు సాయంత్రము 3 గం॥ లకు పదరు టెండర్లు అప్పుడు హాజరయి ఉన్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

వరుస సంఖ్య	వివరములు	అంచనా వేయబడిన విలువ	పనిపూర్తి చేయుకాలము	దరావతు సొమ్ము	కాంట్రాక్టు పద్ధతి	టెండరు షెడ్యూలు ఖరీదు
		రు.		రు.		రు.
1.	ఆర్.సి.సి. స్లాబ్ కల్వర్టుల నిర్మాణము తెనాలి మార్కెటు యార్డులో	20,000/-	2 మాసములు	500/-	ఎల్.ఎస్.	15/-
2.	దుగ్గిరాల మార్కెటు యార్డులో ఎడీణము, ఉత్తరము మరియు ఎడిమరలయందు ప్రహరీ గోడ నిర్మించుట	38,000/-	2 మాసములు	950/-	ఎల్.ఎస్.	30/-
3	దుగ్గిరాలయార్డులో తూర్పుపరియు ఉత్తరము దిక్కులందు ప్రహరీ గోడ నిర్మించుటకు	30,000/-	2 మాసములు	875/-	ఎల్.ఎస్.	30/-

టెండరు షెడ్యూలు మరియు దరఖాస్తులు అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఆఫీసు. తెనాలిలో అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ కార్యాలయమునందు తి: 11-12-74 నుండి 17-12-74 వరకు ఉదయము 11 గం॥ నుండి సాయంత్రము 4 గంటల వరకు ఖరీదు చెల్లించి పొందవచ్చును. టెండరు షెడ్యూలు కొన్న సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

తెనాలి.
26-11-74.

(సం) యల్. వెంకటేశ్వర్లు,
కార్యదర్శి
అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ. తెనాలి

కాలేజీల, హైస్కూళ్ల విద్యార్థులకు హాస్టల్ వసతి

మంత్రి శ

267 పరుగుల తేడాతో వెస్ట్ ఇండీస్ విజయం

బెంగుళూరు, నవంబర్ 27-ఇండియా, వెస్టిండీస్‌ల మధ్య ప్రారంభమైన వెస్టు జోనేలో మొదటి టెస్టులో ఇండియాను వెస్టు ఇండీస్ జట్టు 267 పరుగులతో ఓడించి ఘనవిజయం సాధించింది.

ఆట ఆఖరి రోజున లంచ్ విరామసమయానికి మూడు వికెట్లు మిగిలిన స్థితిలో కెప్టెన్ జట్టు బయలుదేరింది. ఈ టెస్టు పోటీలో గెలవాలంటే 386 పరుగులు చేయవలసిన భారత జట్టు 118 పరుగులకు చేరుకుంది.

గాయపడిన భారత జట్టు కెప్టెన్ ఎబాడీ, వికెట్‌కీపర్ ఇంజనీర్‌లు సమీప్రాల్ చేయలేదు.

ఆశ్చర్యకరంగా 163 పరుగులు చేసి నాలుగవ వికెట్ స్టాండ్‌లో గ్రీనిడ్జ్‌తోకలసి 207 పరుగులు చేసిన లాయిడ్ వెస్టిండీస్ ఘనవిజయానికి ప్రధాన కారకుడు.

లాయిడ్‌కు ఇది చిరస్మరణీయమైన టెస్టు చరిత్రలో ఇంత వేగంగా ఎన్నడు బ్యాట్ చేయలేదు.

మొదటిసారిగా వెస్టు ఇండీస్ జట్టుకు నాయకత్వం వహించిన లాయిడ్ మొదటి టెస్టులోనే ఘన విజయం సాధించాడు. మొత్తంమీద అన్ని రంగాలలోను వెస్టు ఇండీస్ తమ ఆధిక్యతను ప్రదర్శించి వి

నిన్న ఆట ముగిసేసరికి బ్యాట్ చేస్తున్న విశ్వనాథ్, కనీట్‌కర్‌లు నేడు 36 పరుగులతో బ్యాటింగ్ ప్రారంభించారు.

హోల్డర్ బౌలింగ్ ప్రారంభించాడు. మొదటి ఓవర్ మెయిడన్ ఓవర్.

హోల్డర్ బౌలింగ్‌లో కనేట్కర్ బౌటయారు ఆయన కొట్టిన బంతిని కాశీఖర్ పట్టుకున్నాడు. అప్పుడు ఇండియా స్కోర్ 69 కనేట్‌కర్ 88 నిమిషాలు బ్యాట్‌చేసి రెండు బౌండరీలతోసహా 18 పరుగులు చేశాడు

బాయిస్ బౌలింగ్‌లో ఒక ఓవర్‌తో విశ్వనాథ్ 11 పరుగులు సంపాదించి ఇండియా స్కోర్‌ను 61 పరుగులకు పెంచారు అయితే, హోల్డర్ బౌలింగ్‌లో విశ్వనాథ్ బౌటయారు. అందు 22 పరుగులు చేశారు. అందులో రెండు బౌండరీలు.

ఆ తర్వాత ఆడిన ఆఖరి పరుగులకే బౌటయారు. అప్పుడు ఇండియా స్కోర్ 71. దానిలో ఇండియా ఐదుమంది తప్పుమని తెలింది.

లాయిడ్‌కు మాన్‌ఆఫ్ ది మాచ్ అవార్డు

రెండవ ఇన్నింగ్సులో 163 పరుగులు చేసిన తమ జట్టు విజయానికి కారణంకాగల వెస్టు ఇండీస్ కెప్టెన్ లాయిడ్‌కు ఈ వెస్టు పోటీలో "మాన్ ఆఫ్ ది మ్యాచ్" గా బహుమతికి చెందిన వార్తాపత్రికా నిర్ణయించింది. లాయిడ్‌కు వెయ్యి రూపాయలు బహుమతిగా ఇస్తారు.

ఆయనను ఈ కింది సభ్యులతో కూడిన కమిటీ ఉత్తమ క్రీడాకారునిగా నిర్ణయించింది. భారతజట్టు మేనేజరు శ్రీ జి. ఎస్. రామేశ్వర్, వెస్టు ఇండీస్ మేనేజర్ అలెగ్జాండర్, న్యూఢిల్లీ మేనేజింగ్ ఎడిటర్ శ్రీ ఖాలిద్ అన్వారీ.

ఎబాడీ వ్యాఖ్య

మొదటి క్రికెట్ టెస్టు పోటీ అన్ని తంగా ఏకపక్షంగా వున్నదని భారత జట్టు కెప్టెన్ ఎబాడీ వ్యాఖ్యానించాడు. అయితే, దానిని గురించి దారుణపడవలసిన అవసరం లేదని ఆయన అన్నాడు ఇంకా నాలుగు టెస్టు పోటీలు జరవలసి వున్నదని, వెస్టుఇండీస్‌ను గట్టి ప్రతిఘటన ఇవ్వగలమని ఎబాడీ అన్నాడు.

స్కోరు వివరాలు:- వెస్టు ఇండీస్ మొదటి ఇన్నింగ్స్ 281. ఇండియా మొదటి ఇన్నింగ్స్ 260. వెస్టు ఇండీస్ రెండవ ఇన్నింగ్స్ 356 (ఆరు వికెట్లకు డిక్లేర్) ఇండియా రెండవ ఇన్నింగ్స్:

గవాస్కర్ సిమరే బి బాయిస్ 0, కనీట్కర్ సి కాశీఖరణ్ బి హోల్డర్ 18, కొల్కర్ సి మరే బి బాయిస్ 15, విశ్వనాథ్ బి హోల్డర్ 22, బి. పి. ఎబెల్ ఎల్ బి డిల్ట్స్ బి. రాబర్ట్స్ 22, అబిద్ అలీ సి మరే బి బాయిస్ 1. వెంకట రాఘవన్ ఎల్ బి డిల్ట్స్ బి రాబర్ట్స్ 7. ప్రసన్న నాటౌట్ 12. పి ప్రభాకర్ బి రాబర్ట్స్ 0. ఇంజనీర్. టోటలు బ్యాట్ చేయలేదు ఎక్స్‌ట్రాలు 21 మొత్తం 118

వికెట్ల పతనం: 1-5. 2-25. 3-54. 4-19. 5-71. 6-96. 7-118. 8-118.

బౌలింగ్: రాబర్ట్స్ 10.5-4-24-3. బాయిస్ 8-3-43-3 గిబ్స్ 1-0-1-0. బారెట్ 8-3-11-0. హోల్డర్ 10-3-18-2.

NANDI
Sandal Soap
MFRS DOLLAR SOAP FACTORY
29A PANTHADI 3rd St
MADURAI-625001

ప్రాచీన సాహిత్యం, కళాఖండాల ప్రదర్శన

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఏర్పాటు: మంత్రి శ్రీ మండలి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 27— మాజీ రాజులు, జమీందారులు, జాగీర్దార్లు వద్ద ఉపయోగంగా ఉపయోగిస్తున్న ప్రాచీన సాహిత్య భాండాగారాలను, కళాఖండాలను సేకరించి ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ప్రదర్శనగా ఏర్పాటుచేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి వుందని విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు మొన్న సాయంత్రం నుంచి దాడు.

డాక్టర్ ఎన్. గంగప్ప ప్రవాస "క్షేత్రయ్య పదసాహిత్యం" గ్రంథాన్ని తాను అంకితం తీసుకుంటూ సాహిత్య పరిషత్తులు, పాఠశాలలు, సంస్థలు, వాటికి సంస్థలలో చైతన్యం, ఆశ్రయం కల్పించడానికే ఈ ప్రపంచ మహాసభలు ఏర్పాటు చేస్తున్నామని, అందులో అందరు భాగస్వాములు కావాలని శ్రీ మండలి కోరుకున్నారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యాన జరిగిన గ్రంథ ఆంకితోత్సవానికి అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు.

శ్రీ తూమాటి దొణప్ప గ్రంథ ప్రశస్తి వివరించారు

శ్రీ కె. కె రంగనాథాచార్యులు స్వాగతం, ఆ తర్వాత కృతజ్ఞతాభివందనాలతో సభ ముగిసినది.

ఆర్. టి. సి. ఉద్యోగుల ఉద్యమం విరమణ

హైదరాబాదు, నవంబరు 27— ఆర్టీసీ వ్యవస్థలో వున్న సమస్యలను అన్నిటినీ సానుభూతితో పరిశీలించి, పది రోజులలో పరిష్కరించడం జరుగుతుందని యాజమాన్యం ఇచ్చిన హామీ దృష్ట్యా నిరంధనల మేరకు సమ్మెను విరమించాలని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సంఘం నిశ్చయించింది

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. రంగారావు ఈ విషయం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. రవాణా మంత్రి శ్రీ జె. చొక్కారావు చొరవపై జరిగిన సమావేశంలో ఈ హామీ లభించిందట ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

71 వేల విలువైన ఆహార ధాన్యాల స్వాధీనం

మూడు రోజులుగా నిఘా శాఖ దాడులలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27— కేంద్రపన్ను అధికారులు గత మూడు రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో దాడులు జరిపి, 71 వేల రూపాయల విలువైన ఆహార ధాన్యాలు స్వాధీనం చేసుకున్నారు.

ఈ నెల 22న అనకాపల్లిలో అధికారులు ఆహార ధాన్యం దుకాణంపై దాడిచేసి 34,000 రూపాయల విలువైన 139 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. డీలర్లను అరెస్టు చేశారు. 23 న హైదరాబాద్ జిల్లా మేడ్చేలలో నిఘాశాఖ అధికారులు జరిపిన అదనంగా నిర్వహించిన దాడులలో 142 బస్తాల ధాన్యం పట్టుకున్నారు. దీని విలువ, ధాన్యాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవరు, క్లీనరును అరెస్టు చేశారు.

బోరన్‌కు చెందిన వ్యగ్లింగ్ నిరోధక అధికారులు ఈ నెల 23 న హుస్నాబాద్ వద్ద 13 ఒంటెలను పట్టుకుని వాటిపై మహారాష్ట్రకు అక్రమంగా రవాణా అవుతున్న 26 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ 24,180 రూపాయలు. ఈ సందర్భంగా 11 మందిని అరెస్టు చేశారు

అనంతపురంజిల్లా హిందుపూర్‌టౌన్‌లో ఈ నెల 23న ఎం. ఎ నవాజ్ అనే ఆహార ధాన్యాల వర్తకుని షాపుపై అధికారులు దాడిచేసి, 7,500 రూపాయల విలువైన 37 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు.

ఈ నెల 24 వ తేదీన హైదరాబాద్‌జిల్లా శంకర్‌పల్లిలో నిఘాశాఖవారు కేశెట్టి రాములు దుకాణంపై దాడిజరిపి, 6 475 రూపాయలు జరీమానాచేసి 37 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. డీలర్‌ను అరెస్టు చేశారు.

హైదరాబాదు జిలా చేరియాల్‌లో శ్రీ, వెంకటేశ్వర రైస్‌మిల్లుపై అధికారులు జరిపినదాడిలో 247 బస్తాల ధాన్యం, రెండు క్వింటాళ్ల బియ్యం మూడు క్వింటాళ్ల నూకలు, 13 బస్తాల తౌడును పట్టుకున్నారు. మొత్తంపరకు విలువ 26 వేల రూపాయలు. మిల్లుయజమాని సర్వమీరయ్యను అరెస్టుచేసి కేసు నమోదు చేశారు.

కేరళలో జనసంఘంతో కలిసి మూడవ రాజకీయ సమాఖ్యను ఏర్పాటు చేసే ప్రయత్నంలోనే తాము ఉపసంహరించుకున్నట్టు అన్నా డి. యం కె. కార్యదర్శి శ్రీ శంకర్‌దాసు ప్రకటించారు.

అనుబంధ పరిశ్రమల అభివృద్ధి

పరిశ్రమల డైరెక్టరేట్‌లో ప్రత్యేక విభాగం ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 27— అనుబంధ పరిశ్రమల అభివృద్ధి, చిన్న పరిశ్రమం ఆధునికీకరణకు పరిశ్రమల డైరెక్టరేట్‌లో ప్రత్యేక విభాగాన్ని శ్రీ ఆర్. రామనాథశాస్త్రి జాయింట్ డైరెక్టర్ ఇన్‌చార్జిగా ఏర్పాటు చేశారు

సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీకి అనుబంధంగా ఇంటర్మీడియెట్ కెమికల్స్, ఫార్మ్యూటికల్స్, డ్రగ్స్, ఉత్పత్తి విభాగాలు నెలకొల్పడానికి ప్రాధాన్యం ఇస్తున్నట్టు ఈ సందర్భంగా వెలువడిన ప్రకటనలో తెలియజేశారు.

అనుబంధ ఉత్పత్తులు, బొబ్బాహిత పారిశ్రామికుల ఎన్నిక కమిటీ సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ, పరిశ్రమల డైరెక్టరేట్ ప్రతినిధులు త్వరలోనే కార్యక్రమంప్రారంభిస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

దీన్ని దృష్టిలో వుంచుకుని హైదరాబాదు సమీపంలో జీడిమెట్లవద్ద ఫార్మ్యూటికల్, కెమికల్ ఇండస్ట్రీస్ నెలకొల్పేందుకు అనువుగా, అనుబంధ పారిశ్రామిక వాడను రాష్ట్రప్రభుత్వం ఇటీవల నెలకొల్పింది.

సబ్సిడీ బాపుల పూర్తికి గడువు పొడిగింపు

హైదరాబాదు, నవంబర్ 27— రాష్ట్ర ప్రభుత్వం 1960-61, 1961-62, 1962-63 లలో పత్తి బాపుల సబ్సిడీ పథకాల కింద, 1963-64, 1964-65, 1965-66 సంవత్సరాలలో ఉదార ఋణాలు, సబ్సిడీ పథకాల కింద మంజూరుచేసిన బాపుల త్వరగా పూర్తి చేసే గడువును 31 డిసెంబరు 1974 వరకు పొడిగించింది. ఆ తేదీనాటికి పూర్తి చేసిన బాపులకు, ఆయా పథకాలకింద ప్రకటించిన సబ్సిడీని అనుమతిస్తారు.

డిసెంబరు 31 వ తేదీ తర్వాత ఎవ్వరైనా బాపులను అధికారులు తనిఖీ చేస్తారు. సబ్సిడీ తీసుకుని, బాపులు తప్పని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవలసిందిగా కోరడమైనది.

శ్రీకాశవాణి

శుక్రవారం నవంబర్—29

విజయవాడ

ఉ॥ 7-15 గాంధీమార్గం 7-25 సుబ్బలక్ష్మి సంగీతం. 7-45 సంగీతకిణి. 8-20 హైదరాబాదువలె. మ॥ 11-45 చిత్రతరంగిణి. 12-05 కె పేక్ సుధాన్ సాహెబ్: ఫ్లారిటెట్ 12-40 కార్మికుల కార్యక్రమం 1-10 ఎసిడి ఎంబలు. 1-20 చిత్రతరంగిణి. 1-30 రుడిక్ మండలి, శ్రీలకార్యక్రమం. 2-10 చిత్రతరంగిణి. సా॥ 5-30 కె. పేక్‌సుధాన్ సాహెబ్: ఫ్లారిటెట్. 7-15 పంచనీమంజు. 7-45 యువవాణి. 8-15 పుపపేకిక 8-30 యువవాణి. 9-15 స్పాట్‌లైట్. 9-30 దక్షిణప్రాంత సంగీతకచేరి.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 7-25 సంగీతసుధ. 7-45 చిత్రసీమ. 8-20 నేతి శ్రీరామశర్మ. మ॥12-05 నేతి శ్రీరామశర్మ. 12-20 హిందీపాఠం. 12-40 కార్మికుల కార్యక్రమం 1-10 చిత్రసీమ 1-30 తమిళ్ పిలి శ్రీల కార్యక్రమం, సా॥ 5-30 విజయవాడవలె. 6-30 మందారమాల 6-55 మాటామంతి 7-15 గాయకుల రేడియోగోష్ఠి. 7-45 చిత్రసీమ 8-15 చిత్తగిందవలెను. 8-30 లలితసంగీతం: విజయలక్ష్మిశర్మ. 8-45 పిరికివాడు నాటిక. 9-15 లయవిన్యాసం. 9-30 దక్షిణ ప్రాంత సంగీత కచేరి.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-05 కర్ణాటక సంగీతం, కె వంకట వీణ. 8-10 సుగుణంగోష్ బి. సుబ్రహ్మణ్యం. 9-00 శరణ్‌రాణి: పరోట్ --00 రాగాలై విద్య. 2-30 పుజీన్. సా॥ 5-30 కర్ణాటకసంగీతం డి. లక్ష్మీధాను. 6-40 చైతన్యస్రవంతి. 7-05 లలితసంగీతం: పి. దక్షిణి. 7-20 కల్పవల్లి 1-00 శరణ్‌రాణి: పరోట్

మద్రాసు—ఎ

ఉ॥ 6-35 గాంధీ అంజలి. 7-25 మీందుం కెట్పోం. 7-45 చిత్రగానం. 8-00 బి రజంఅయ్యార్, పి. త్యాగరాజన్: వయొలిన్ రామనాథపురం ఎం. ఎస్. కందస్వామి: మృదంగం. 9-15 చిందనై పుళి: చిత్రగానం. 11-40 మాధ్యమిక పాఠశాలలకు. 12-0- వేణువు. 1 -50 మెల్లిశై. 1-00 తీంకతు. (తమిళం) 1-30 జి. వంతానం: నాదస్వరం. 2-10 మాధ్యమిక పాఠశాలలకు 2-30 కుడిశై పి. లక్ష్మణన్. 3-00 క్లారినెట్. 3-10 మాధ్యమిక పాఠశాలలకు సా॥ 5-10 జి సంతానం: నాదస్వరం. 8-00 నాటిక. (తమిళం) 8-15 శెందిలర్. 8-30 ప్రవంగం (తమిళం). 9- 5 ఆకాశవాణి బృందగానం ఎలుపాడు పోమే. 9-30 కె. ధాన్యం: గానం 10-30 చిత్రగానం.

విజయవాడ విద్యుత్కేంద్రం: హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థ చర్చలు

తిరుచిరాపల్లి, నవంబరు 27— విజయవాడలో 400 మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వరంగంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్ విద్యుత్శక్తి బోర్డులో చర్చలు జరుపుతున్నది. బి. హెచ్. ఇ. ఎల్. చైర్మన్ శ్రీ కృష్ణమూర్తి నిన్న ఇక్కడ ఈ విషయాన్ని ఎక్కడివారికి తెలియజేశారు.

ఇచ్చిన ఆర్డర్లకు సంబంధించిన పెండింగు పని వివరాలలో జాప్యం జరిగే అవకాశం వుందని ఆయన తెలిపారు. ఇరుగు పొరుగు రాష్ట్రాలు ఎప్పటికి హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థ అమలుజరుపుతూ వుంటాయని శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

భారత హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థ యూనిట్లు రాష్ట్రపు దేశీయ సంతతివారిని పెద్ద పెద్ద పదవులలో నియమించటం ద్వారా ఆ సంస్థ ఉద్యోగుల సంఖ్య 105 కోట్లు దాటిందని ఆయన వెల్లడించారు

మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి

హైదరాబాద్, నవంబర్ 27— శ్రీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి శుక్రవారంనాడు జరిగే గుడివాడ ఆంధ్ర మహిళా సంఘం రజతోత్సవాలలో పాల్గొంటారు. గుడివాడ, విజయవాడలలో శ్రీ సంక్షేమ శాఖ సంస్థలను కూడా ఆమె సందర్శిస్తారు.

అద్దె వర్కు రైస్ మిల్లర్సు మహాసభ

ఆంధ్రప్రదేశ్ హైర్ వర్కింగ్ రైస్ మిల్లర్సు సమావేశం 1-12-74 (ఆదివారం) మ॥ 1-00 గంటకు విజయవాడ—గాంధీనగరంలోని రైసు మిల్లర్సు అసోసియేషన్ హాలులో జరుగును. అద్దె మిల్లులన్నిన్ వ్యాపారం చేయాలనీ, మిల్లు చెవీ ఇవ్వాలనీ, R.I. సంతకం కావాలనీ అనేక విధాల నిర్బంధాలు ప్రభుత్వం అమలుజరుపుతూ వుంది. ఈ విషయమై పుస్తకాలలో వ్రాసినా, నోటీసులు ఇచ్చినా అవన్నీ తీసుకొని పై మిల్లు హాజరుకావాలి. వాటిపై చర్చించి తగిన చర్యలు తీసుకోబడును.

తుమ్మల గోపాలకృష్ణయ్య, ప్రెసిడెంటు.
ఆర్. ఎస్. ఎస్. శర్మ, కార్యదర్శి.



Printed and Published by K L N Prasad at Andhra Printers Ltd Vijayawada-10 Editor Narla Venkateswara Rao